విలేఖరులు కావలెను
నర్సీపట్నం, కొయ్యూరు,
కేడీపేట, గొలుగొండ,
చింతపల్లి, రావికమతం,
మాకవరపాలెం, తాళ్లపాలెం.
సెల్: 9393949345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 260 విశాఖపట్నం, 4 ఆగస్టు 2022 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur


శ్రీ చండికా దేవి ఆలయం సెక్టార్-4, ఎంవీపీ కాలనీ,
(ఇసుక తోట ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వెనుక) దర్శించండి

## అప్పుడు ఈ పథకాలు ఎందుకు లేవు? అసలు కారణం చెప్పిన సీఎం జగన్




**అమరావతి:** రాష్ట్రంలో తోపుడు బండ్లు, చిరు వ్యాపారుల ఆర్థిక అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం అమలు చేస్తోన్న జగనన్న తోడు పథకం కింద నిధులు విడుదల అయ్యాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నిధులను విడుదల చేశారు. నేరుగా లబ్దిదారుల బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేశారు. ఈ నిధుల విలువ 395 కోట్ల రూపాయలు. 3.95 లక్షల మంది చిరు వ్యాపారులు ఈ పథకం ద్వారా లబ్ది పొందారు

అందుకే ఆ పథకం.. ఈ సందర్భంగా తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైఎస్ జగన్ మాట్లాడారు. పలు అంశాలను ప్రస్తావించారు. రాష్ట్రం తీసుకుంటోన్న రుణాలపైనా ఆయన స్పందించారు. చిరు వ్యాపారులను సమాజ సేవకులుగా అభివర్ణించారు. నడ్డి విరిచే అధిక వడ్డీల బారి నుంచి వారికి విముక్తి కల్పించడానికే జగనన్న తోడు పథకానికి రూపకల్పన చేశామని వివరించారు. ఇప్పటి వరకు 15,03,558 మంది చిరువ్యాపారులకు, సంప్రదాయ చేతివృత్తుల కళాకారుల కోసం 2,011 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలను అందించినట్లు చెప్పారు.

స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తూ.. గతంలో ఏ ప్రభుత్వం కూడా చిరువ్యాపారుల గురించి ఆలోచన చేయలేదని వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు. స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తూ ఇంకొకరి మీద ఆధారపడకుండా, వారి కాళ్ల మీద నిలబడే గొప్ప కార్యక్రమానికి చేయూతనిస్తున్నామని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 34 లక్షల మందికి బ్యాంకుల ద్వారా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రకమైన తోడ్పాటును అందించగా.. ఒక్క ఏపీలోనే 15.03 లక్షల మందికి ఈ నిధులను అందించామని అన్నారు.

నేరుగా ఖాతాల్లో.. దీనికి అయ్యే వడ్డీని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ఇవ్వడమే కాకుండా.. బ్యాంకులకు సకాలంలో చెల్లించిన వారికి కట్టిన వడ్డీ మొత్తాన్ని ప్రతి ఆరు నెలలకు ఒకసారి నేరుగా లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యేలా చేస్తున్నామని వైఎస్ జగన్ అన్నారు. ఈ రుణం తీరిన తరువాత లబ్ధిదారులు మళ్లీ వడ్డీ లేని రుణం పొందడానికి అర్హులవుతారని చెప్పారు. ఇప్పటివరకు సకాలంలో రుణాలు చెల్లించిన 12.50 లక్షల మంది లబ్ధిదారుల వడ్డీ భారాన్ని తామే మోస్తున్నామని, దీని కింద రూ.48.48 కోట్లను విడుదల చేశామని అన్నారు.

చేతి వృత్తి కళాకారులకూ.. సంప్రదాయ చేతి వృత్తి కళాకారులైన బొబ్బిలి వీణ, ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలు, కళంకారి, తోలుబొమ్మలు, ఇతర సామగ్రి తయారీదారులు, లేస్ వర్క్, కుమ్మరి, కమ్మరి తదితరాల మీద ఆధారపడి జీవిస్తున్న హస్తకళాకారులు, సంప్రదాయ చేతివృత్తుల వారికి ఇలా అందరికీ వడ్డీ లేని రుణాన్ని ఇస్తోన్నామని, ఇలాంటి ఆలోచన గత ప్రభుత్వం ఎప్పుడూ చేయలేదని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

3-4 పథకాలు.. జగనన్న తోడు ద్వారా ఇప్పటి వరకు లబ్ధిపొందిన 15.03 లక్షల మందికి.. అమ్మఒడి, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ సున్నా వడ్డీ, వైఎస్ఆర్ చేయూత, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, పెన్షన్ కానుక, ఇళ్ల పట్టాలు, ఇళ్లు.. ఇలా అనేక పథకాల్లో కనీసం మూడు నుంచి నాలుగు అందుతున్నాయని చెప్పారు. ఎక్కడా లంచాలు, వివక్ష లేదని గుర్తు చేశారు. నేరుగా బటన్ నొక్కి, లబ్దిదారుల అకౌంట్లలో డబ్బులు జమ చేస్తోన్నామని అన్నారు.

అప్పుడు అప్పులు లేవా? గతంలోనూ ఒక ప్రభుత్వం, బడ్జెట్ ఉండేదని, ఇప్పుడూ ప్రభుత్వం.. అదే బడ్జెట్ ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి మాత్రమే మారాడని అన్నారు. గతంలో చేసిన అప్పులతో పోల్చితే.. సీఏజీఆర్ ఇప్పుడు చాలా తక్కువే ఉందని అన్నారు. ఇదివరకు 19 శాతం అప్పులు ఉంటే.. ఇప్పుడు 15 శాతం మాత్రమేనని అన్నారు. అప్పుడు కూడా అప్పులు చేసిన ప్రభుత్వం ఇలాంటి పథకాల గురించి ఎందుకు ఆలోచన చేయలేక పోయిందని ప్రశ్నించారు.

## ఉన్నత విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఆంధ్రవిశ్వ విద్యాలయాన్ని బుధవారం మద్యాహ్నం అమెరికాకు చెందిన నావికా దళ సిబ్బంది సందర్శించారు. వీరితో ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో అమెరికన్ కాన్సులేట్ జనరల్(హైదరాబాద్) డిప్లమసీ ఆఫీసర్ డేవిడ్ మోయర్ సైతం పాల్గొన్నారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన విశ్వవిద్యాలయంగా ఏయూ నిలుస్తోందన్నారు. ఏయూకు బలమైన పూర్వవిద్యార్థుల వ్యవస్థ ఉందని వారికి వివరించారు. ఏయూ అమెరికన్ కార్నర్ ఏర్పాటు (మిగతా 2లో)

## ఏపీలో కోస్తా తీరానికి కోత ముప్పు

**న్యూఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర కోత ముప్పు ఎదుర్కొంటున్న తీర ప్రాంతం 20 శాతం పైనే ఉన్నట్లుగా ఇంకాయిస్ (ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్‌మేషన్ సర్వీసెస్) అధ్యయనంలో తేలినట్లు హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ వెల్లడించారు. రాజ్యసభలో బుధవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు.రాష్ట్రంలోని 43.35 శాతం తీరానికి అతి తక్కువగాను, 33.27 శాతం తీరానికి ఓ మోస్తరు కోత ముప్పు ఉన్నట్లుగా ఇన్‌కాయిస్ అధ్యయనం పేర్కొనట్లు తెలిపారు. కోత ముప్పు అతి తీవ్రస్థాయిలో ఉన్న ప్రాంతం 0.55 శాతం ఉన్నట్లు మంత్రి చెప్పారు.

సముద్రమట్టం పెరగకుండా నియంత్రించే చర్యల కోసం జాతీయ విపత్తు ఉపశమన నిధి (ఎన్డీఎంఎఫ్)కి 15 వేల కోట్ల రూపాయలు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. దీనికి అదనంగా తీరప్రాంత కోత వలన నిరాశ్రయులైన వారికి పునరావాసం కల్పించేందుకు జాతీయ విపత్తు సహాయ నిధి నుంచి మరో వేయి కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు. జాతీయ (మిగతా 2లో)

## టెన్త్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదల



ఏపీలో పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలు ఇవాళ విడుదల అయ్యాయి. విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విజయవాడ లో ఫలితాలను విడుదల చేశారు. ఇందులో 64.23 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. మొత్తం 2,02,648 దరఖాస్తు చేయగా వీరిలో 1,91800 మంది పరీక్షలు రాశారు. బాలురులో 66,458 మంది పాసయ్యారు. అంటే ఉత్తీర్ణతా శాతం 60.83 శాతంగా నమోదైంది. అలాగే పాసైన బాలికల సంఖ్య 56,678 కాగా... ఉత్తీర్ణత శాతం 68.76 శాతంగా నమోదైంది. మొత్తంగా బాలికలు, బాలురు కలుపుకుని 1,23,231 మంది పాసయ్యారు. అత్యధికంగా ప్రకాశం జిల్లాలో 87.52 శాతం ఉత్తీర్ణులయ్యారు. పశ్చిమగోదావరి జిల్లాలో అత్యల్పంగా 46.66 శాతం ఉత్తీర్ణులయ్యారు.

ఫలితాల విడుదల తర్వాత మీడియాతో మాట్లాడిన విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ రాష్ట్రంలో విద్యాసంస్కరణలపై వస్తున్న విమర్శలపై స్పందించారు. ప్రైవేట్ పాఠశాలలకు తాము వ్యతిరేకం కాదన్నారు.

నిబంధనలు పాటించమని మాత్రం ఖచ్చితంగా చెబుతున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వం పాఠశాలలు తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పత్రికా కథనాలపై కూడా స్పందించి చర్యలు తీసుకుంటున్నామని బొత్స తెలిపారు.

విద్యావిధానంలో పారదర్శకతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు విద్యామంత్రి బొత్స చెప్పుకొచ్చారు. స్కూళ్ల విలీనం జరగలేదని, కేవలం క్లాసుల విలీనం మాత్రమే జరిగిందన్నారు. ప్రభుత్వం తీసుకున్న విధానం ప్రకారం విద్యా విధానం లో మార్పులు ప్రకారం విలీనం జరిగిందన్నారు. 5800 స్కూళ్ళు మ్యాపింగ్ చేసి విలీనం చెయ్యడం జరిగిందని బొత్స తెలిపారు. కొన్ని విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నప్పుడు కొన్ని ఇబ్బందులు ఉంటాయన్నారు. ప్రభుత్వంలో (మిగతా 2లో)

## టెస్టింగ్‌ల పేరుతో భారీ వసూళ్లు

**విజయవాడ, (ఆర్.ఎన్.ఐ):** ఆరోగ్యమే మహా భాగ్యం అనే పెద్దల మాట ఎలా వున్నా నేటిరోజుల్లో మాత్రం ఆ చేతి మాత్ర వైకుంఠ యాత్ర అన్న నానుడిని పవిత్ర వృత్తిలో ఉన్న కొందరు వైద్య వృత్తిలో ఉన్న వారు నిజం చేస్తున్నారని ఎక్కడ ఏ పట్నంలో చూసినా లేదా పల్లెలనుండి పట్నం వైద్యం కోసం వచ్చి అలాంటి నిర్మోహమాటం ఏమాత్రం లేని వైద్యులు రోగంతో భాదించిన దానికంటే రావులను పీడించి పిప్పిచేసిన దారుణాలను గూర్చి చెప్పుమంటూనే వున్నారు. గతంలో ఎక్కడో హైద్రాబాద్, బొంబాయి, ఢిల్లీ లాంటి కొన్ని నగరాల్లో అరకొరగా స్పెషలిస్ట్ డాక్టర్లు ఉండేవారు ,అలాంటి రోజుల్లో అన్ని తామే అయి వైద్య విజ్ఞానం పెంపొందించుకుని రోజులను దూరం పంపి భారం మోపకుండా వైద్యం అందునా ప్రభుత్వ వైద్యశాలల్లో



చేసి ప్రఖ్యాతి చెందిన ఎందరో ఎందెందురో మహాను భావులున్నారు.వారిని వారి వైద్యసేవలను ప్రజలు దైవ స్వరూపులుగా పేర్కొనేవారు. వారికి నాడీ వైద్య పరిజ్ఞానము స్టెత్ తో తనికీ చేయటంలో ఆరితేరిన అపురూప వైద్య నరాయణులు. తీసుకున్న జీతంతో తృప్తిపడి,మంచి వైద్యసేవలు ద్వారా ఒక మనిషిని బ్రతికించామనే సంతృప్తి వారి ముఖంలో ఉండేది. అంటే తప్ప వారిలో అస్తిపాస్తులు పెంచుకోవాలని దురాశ కన్పించేదికాదని ఆనాటి పెద్దలు వారి పేర్లు,వారందించిన వైద్య సేవలు గురించి నేటికినీ చెబుతారు. అయితే షుమారు రెండు దశాబ్దాల క్రితం ఈ వైద్య రంగంలో కొత్త ట్రెండ్ చేసుకుంది. అదే వైద్య విద్యలో డోనేషన్ల పర్వం,వైద్య సేవలో కమీషన్ల దందా! ఎంట్రెన్స్ లో మెరిట్ రాకపోయినా డోనేషన్ల కుమ్మరించి చదవటం,అసలు నాడీ పట్టుకోవటం అనేది ఇటీవల పాతతరం వారు మినహా కొత్త తరం వారు కి తెలియదో లేక పట్టుకునేందుకు ఇగోనో తెలియదు. ప్రతి దానికీ ఆ టెస్ట్ ఈ టెస్ట్ అంటూ టెస్టుల కు పంపటం,దానిలో కమిషన్, మందుల్లో కమీషన్, ఇలా ఎన్ని విధాలా కుష్టు రోగి చీముని పిండవచ్చో అలాగే రోగుల కష్టార్జితాన్ని పిండేస్తున్నారనే ఆరోపణలున్నాయి.వీటిని అజమాయిషీ చెయ్యాల్సిన వారు ఏకారణాలు ఉన్నా చెయ్యరు.నిఘా (మిగతా 2లో)

## ధరలపై కేంద్రం దిద్దుబాటు చర్యలు చేపట్టాలి



**ఢిల్లీ:** దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, కేంద్రం దదిద్దుబాటు చర్యలు చేపట్టాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ మార్గాని భరత్ రామ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ "ఈ రెండేళ్లలో ధరలు రెండు రెట్లు పెరిగాయి. దిగుమతులు పెరిగిపోవడం వల్ల ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది. జీడీపీ తొమ్మిది నుంచి ఏడు శాతానికి పడిపోయింది. చమురు దిగుమతి వల్ల ఎకానమీపై భారం పెరిగింది. అందుకే.. ప్రత్యామ్నాయ ఇంధన వనరులు అందుబాటులో తేవాల్సిన అవసరం ఉంది. ఈ సమయంలో సోలార్ ఎనర్జీ విషయంలో కేంద్ర తీరు సరికాదు.

నదుల అనుసంధానంతో కరెంట్ ఉత్పత్తి పెంచే అవకాశం ఉంది. వంట గ్యాస్ ధరలు తగ్గించాలి.పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తేవాలి. ఉక్రెయిన్ రష్యా యుద్ధం వల్ల పామాయిల్ రెట్లు పెరిగాయి. కానీ వాటి ధరలు తగ్గించే చర్యలు తీసుకోవాలి. తిరుమల తిరుపతిపై జీఎస్టీ రద్దు చేయాలి. హిందువుల మనోభావాలు కాపాడాలని ఎంపీ మార్గాని భరత్ కేంద్రాన్ని కోరారు.

**కేంద్రం ఆదుకోవడం లేదు**

ధరల పెరుగుదలపై కేంద్రం కారణాలు మాత్రమే చెప్తోందని.. ఎవరిని ఆదుకోవడం లేదని వైఎస్సార్సీపీ ఎంపీ వంగా గీత తెలిపారు. ప్రజలు కూడా అదే సమస్యలతో బాధపడుతున్నారు. ధరల పెరుగుదలతో తీవ్ర కష్టాలపాలు అవుతున్నారు. మానవతా దృక్పథంతో ప్రజలను ప్రధాని ఆదుకోవాలి. ప్యాకేజీ ఫుడ్ పై జీఎస్టీ వేయడం దారుణం. కష్టాలు ఉన్నా.. ఏపీలో సీఎం వైఎస్ జగన్ అందరికీ సంక్షేమ పథకాలు ఇస్తున్నారు. మేం గడప గడప కార్యక్రమం కింద ప్రజల వద్దకు వెళితే.. ధరల తగ్గించేలా పార్లమెంట్‌లో మాట్లాడాలని అడుగుతున్నారు అని ఎంపీ వంగా గీత పేర్కొన్నారు.

## పరిశ్రమల భద్రతా ప్రమాణాలపై ఉన్నతస్థాయి కమిటీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అచ్యుతాపురం బ్రాండిక్స్ ఆవరణలోని సీడ్స్ పరిశ్రమలో మంగళవారం జరిగిన గ్యాస్ లీక్ ప్రమాదంలో అస్వస్థతకు గురై అనకాపల్లి వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులను రాష్ట్ర పరిశ్రమలశాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం పరామర్శించారు. ఇతర ఆరోగ్య పరిస్థితులపై డి.ఎమ్ అండ్ హెచ్.ఓ హేమంత్, ఆస్పత్రి సూపరిండెంట్ శ్రావణ్ కుమార్ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు పూర్తిగా నయం అయ్యేవరకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన ఆదేశించారు. కంపెనీలో మంగళవారం రాత్రి వెలువడిన విషవాయువుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే బాధితులతో మంత్రి అమర్నాథ్ స్వయంగా మాట్లాడి ఘటన జరిగినప్పటి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. బాధితులు మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం తాము క్యాంటీన్ కి వెళ్తున్నప్పుడు కాలిన వాసన వెలువడిందని అప్పటికే తమకు కళ్ళు తిరిగి, వాంతులు అవడంతో వెంటనే తాము పనిచేస్తున్న స్థలానికి వచ్చేసామని చెప్పారు. మరికాసేపట్లో అందరం కళ్ళు తిరిగి పోయామని చెప్పుకొచ్చారు వెంటనే యాజమాన్యం తమను ఆసుపత్రికి తరలించిందని పేర్కొన్నారు. దీనిపై మంత్రి అమర్నాథ్ స్పందిస్తూ మీరు ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, పూర్తిగా నయం వరకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

అనంతరం మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ సీడ్స్ లో ఇటువంటి సంఘటన రెండోసారి జరగడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఈ ఘటనను తీవ్రంగా పరిగణిస్తోంది అని అన్నారు. దాదాపు 121 మంది అస్వస్థతకు గురైనట్లు తెలిసిందని ఇది చాలా బాధాకరమని అన్నారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వెంటనే బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారని అమర్నాథ్ తెలిపారు. గతంలో కూడా ఈ కంపెనీలో గ్యాస్ లీక్ అయినప్పుడు అందుకు గల కారణాలు తెలుసుకునేందుకు (మిగతా 2లో)

WANTED
ADVERTISEMENT
FRANCHISEES
VISAKHA SAMACHARAM
Telugu Daily
(www.visakhasamacharam.com)
(Published since 1990 & having properties worth Ten Crore Rupees) established at Visakhapatnam, Andhra Pradesh along with its Group wish to Award Franchise to Eminent, Talented, Hard working Persons at all the Important TOWNS & CITIES ALL OVER INDIA.
ACTIVITIES
* Advertisements * Real Estate
* Solar Connections * Event Managements * Matrimony
* Ayurvedic Medicines
* Special Traditional Sweets
* Cultural Events
Investment : Rs/- 2,00,000/-
Attractive Revenue Assured
Interested Persens only can apply with biodata, present business activities, experience to 8247526179 by whatsapp

# డయాబెటీస్, భుజం నొప్పికి సంబంధం ఏంటి?



భుజం గట్టిగా మారడం.. భుజాలు ఎముకలు, లిగమెంట్స్, లిగమెంట్స్ బంధన కణజాల గుళికలతో చుట్టబడి ఉంటాయి. భుజం కీలు చుట్టూ క్యాప్సూల్స్ చిక్కగా, బిగుతుగా ఉన్నప్పుడు అది కదలికలకి ఇబ్బందిగా మారుతుంది. ఈ పరిస్థితి సాధారణంగా మూడు స్టేజెస్‌లో ఉంటుంది. భుజం నొప్పి వస్తే ఏ పని చేసుకోలేరు. ఇబ్బందిగా అనిపిస్తుంది. చేతిని కదపలేరు.

ఇది ఆరు నుంచి తొమ్మిది నెలల మధ్య ఉంటుంది. ఈ స్టేజ్‌లో మీ భుజాన్ని కదల్చడానికి కూడా ఇబ్బందిగా ఉంటుంది. దీంతో మీరు చలన పరిధిని కోల్పోయినట్లుగా ఉంటారు.

**గట్టిగా మారడం..** ఇది నాలుగు నుండి పన్నెండు నెలల వరకు ఉంటుంది. ఈ సమయంలో నొప్పి మరింత ఎక్కువగా ఉంటుంది. కానీ, గట్టిగా మారే కొద్ది భుజాన్ని అస్సలు కదల్చలేరు.

**థావింగ్ స్టేజ్ :** ఈ స్టేజ్‌లో మీరు కాస్తా చేతిని కదల్చుతారు. లక్షణాలు ప్రారంభమైన ఆరు నెలల నుండి చాలా సంవత్సరాల వరకూ పనులను తిరిగి చేసుకోవచ్చని గమనించొచ్చు. ప్రతి వ్యక్తికి గట్టిపడిన భుజంతో ఇబ్బందిగా ఉంటుంది. అయితే ముందు జాగ్రత్త తీసుకోవడం వల్ల తీవ్రత తగ్గుతుంది.

డయాబెటీస్ ఉన్నవారికి భుజం గట్టిగా మారడం అనేది ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వయసు ఎక్కువ ఉన్నవారు, డయాబెటీస్ వచ్చి చాలా రోజులైనా ఈ సమస్య వస్తే జాగ్రత్తగా ఉండాలి. అనియంత్రిత రక్తంలో చక్కెర స్థాయిలు మీ బంధన కణజాలాన్ని తయారు చేసే కీ ప్రోటీన్ కొల్లాజెన్‌ని మారుస్తాయి. కాబట్టి, షుగర్ ఉన్నవారికి భుజం గట్టిగా అయ్యే సమస్య ఎక్కువగా వస్తుంది. షుగర్ కొల్లాజెన్‌తో కలిసినప్పుడు, అది జిగటగా మారుతుంది. కదలికలు లేకుండా చేస్తుంది. దీంతో మీ భుజం గట్టిపడుతుంది. ఈ సమయంలో మీరు పనిచేయాలనుకున్నప్పుడు నొప్పిగా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో అయితే భుజానం కదిలించడం కూడా చాలా కష్టంగా ఉంటుంది.

**ఇతర సమస్యలు..** మీ భుజం చాలా కాలం పాటు కదలకుండా ఉంటే, భుజం గట్టిగా మారుతుంది. ఏదైనా గాయం అయినప్పుడు ఎలా ఉంటుందో.. అలా వ్యాధి ఉంటుంది. మగవారి కంటే స్త్రీలకి ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. 40, 60 సంవత్సరాల మధ్య వయసు ఉన్నవారికి ఇది ఎక్కువగా వస్తుంది.

**ఎలా పరీక్షిస్తారు.** భుజం గట్టిగా మారడం, లక్షణాల ద్వారే పరీక్షిస్తుంది. వైద్యులు మీ భుజాన్ని, దాని కదలికలని చూసి ఈ సమస్యని గుర్తిస్తారు.

దురదృష్టవశాత్తు, ఈ సమస్య రాదని చెప్పడానికి లేదు. రాకుండా ఉండాలంటే మీ బ్లడ్ షుగర్ వీలైనంత కంట్రోల్‌లో ఉంచుకోవాలి. దీంతో పాటు మీ భుజాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు ఎక్సర్‌సైజ్ చేయడం చాలా ముఖ్యం.

మీకు ఈ సమస్య రాక ముందు నుంచే జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమని మరిచిపోవద్దు.

**ట్రీట్‌మెంట్..** చాలామందికి ఫిజికల్ ట్రీట్‌మెంట్, నాన్ స్టెరాయిడ్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డ్రగ్స్ వంట్ నాన్ ఆపరేటివ్ థెరపీలను ఎంచుకుంటారు.

కొందరు వ్యక్తులు కీళ్ళలో వచ్చే నొప్పిని తగ్గించేందుకు స్టెరాయిడ్ ఇంజెక్షన్స్ తీసుకుంటారు. మీకు షుగర్ ఉంటే ముందుగా వైద్యులని కలిసి మాట్లాడడం చాలా మంచిది. ఎందుకంటే ఈ ట్రీట్‌మెంట్ ప్రభావంగా ఉండాలి. లక్షణాలు తగ్గకపోతే ఓపెన్ క్యాప్సులర్ విడుదల, ఆర్థ్రోస్కోపిక్ సర్జరీ వంటి విధానాలు తీసుకోవచ్చు.

భుజం గట్టిగా మారితే.. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు చూద్దాం.

షుగర్ ఉన్నవారికి భుజాలు గట్టిగా మారితే ఈ సమస్యని తగ్గించుకోవడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవచ్చు.

సాధ్యమైనంతవరకూ రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ ఉండేలా చూసుకోండి.

రోజూ ఎక్సర్‌సైజ్ చేయండి.

నొప్పిని తగ్గించేందుకు డాక్టర్ సలహా మేరకు మందులు వాడొచ్చు.

ఫిజికల్ థెరపిస్ట్ సాయంతో భుజం బలంగా మారేందుకు కొన్ని స్రెచెస్ చేయొచ్చు.

మీరు ఏం చేయలేకపోతే సర్జరీ కూడా ఎంచుకోవచ్చు.

భుజానికి హ్యాండ్ బ్యాగ్స్ వేయడం ఆపేయండి. మీ చేతికి కాస్తా రెస్ట్ ఇవ్వండి.

భుజం గట్టిపడడం అనేది ఇబ్బందిగా ఉంటుంది. ఇది మీ పనులు చేయకుండా చేస్తుంది. అయితే దీనికి మంచి ట్రీట్‌మెంట్‌తో సమస్య తగ్గిపోతుంది.

# అరటిపండ్లు తింటే గుండెకి మంచిదా..



అలానే అరటి పండ్లు తినడం వల్ల తక్షణ శక్తి మనకి లభిస్తుంది. అదే విధంగా అరటి పండ్లు తినడం వల్ల కండరాలకు ఉపశమనం కూడా లభిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ మంది కొనుగోలు చేసే పండ్లలో అరటి పండ్లు కూడా ఒకటి. చక్కటి పోషక పదార్థాలు అరటి పండ్ల ద్వారా మనం పొందొచ్చు. అరటి పండ్లలో మెగ్నీషియం, పొటాషియం, మాంగనీసు, ఫైబర్, ప్రొటీన్స్ మరియు ఇతర పోషకాలు ఉంటాయి.

అరటి పండ్లతో బెనిఫిట్స్ ..

కొత్తగా చేసిన స్టడీ ప్రకారం చూసుకున్నట్లయితే... గుండె సమస్యల బారిన పడకుండా ఉండాలంటే రోగులు పొటాషియం లెవల్స్ చెక్ చేయించుకోవాలి అని చెప్పారు డాక్టరు. అలాగే ఈ రీసెర్చ్ లో భాగంగా రీసెర్చర్లు తక్కువ పొటాషియం ఉండడం వల్ల ఈ సమస్యలు వస్తాయని గుర్తించారు. ఈ మధ్యకాలంలో ప్రతీ ఒక్కరు కూడా గుండె సమస్యలతో బాధ పడుతున్నారు. నిజానికి ఈ గుండె సమస్యలు బాగా ఎక్కువైపోయాయి. హృదయ సంబంధిత సమస్యల బారిన పడకుండా ఉండాలంటే వీలైనంత వరకు ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి.

సాధారణంగా హృదయ సంబంధిత సమస్యలు పొటాషియం లెవెల్స్ బట్టీ రావడం జరుగుతుంది. అయితే ఈ రీసెర్చ్‌లో ఎలుకలపై రీసెర్చ్ చేయగా పొటాషియం డైట్‌లో తక్కువగా ఉండటం వల్ల ఎరోటిక్ స్టిఫ్నెస్ లెవెల్స్ పెరిగాయని కనుగొన్నారు. తక్కువ పొటాషియం ఉండడం వల్ల arterial calcification మరియు aortic stiffness సమస్యలు కలుగుతాయని దీని ద్వారా తెలిసింది. డైట్‌లో పొటాషియం తగ్గితే అది ఎరోటిక్ స్టిఫ్ నెస్ పెంచేస్తుంది.

ఇక అరటి పండ్ల వల్ల కలిగే ఇతర ప్రయోజనాలను కూడా మనం చూద్దాం. కేవలం ఇది మాత్రమే కాకుండా చాలా ప్రయోజనాలను అరటి పండు ద్వారా మనం పొందొచ్చు మరి వాటి కోసం కూడా మనం చూసేద్దాం.

**హార్ట్ ఎటాక్ రాకుండా..** కొత్త రీసెర్చ్ ప్రకారం చూస్తే.. అరటి పండ్లను రెగ్యులర్‌గా తింటే హార్ట్ స్ట్రోక్ మరియు హార్ట్ ఎటాక్ రాకుండా చేయొచ్చు. అరటి పండ్లు మరియు పొటాషియం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల బ్లాకేజ్ వంటి సమస్యలు కలగవు. ఆర్టెరీస్ ఆరోగ్యంగా ఉంచడానికి ఇవి సహాయ పడతాయి. ఒక అరటిపండు 10 శాతం పొటాషియం అవసరాలను తీరుస్తుంది. స్టడీ ప్రకారం చూసుకున్నట్లయితే తక్కువ పొటాషియం ఉంటే 50 శాతం హార్ట్ స్ట్రోక్ రిస్కు పెరుగుతుంది.

ఎక్కువగా సాల్ట్‌ని ఉపయోగించడం వల్ల బిపి పెరుగుతుంది. అదే విధంగా హార్ట్ ఎటాక్, స్ట్రోక్ వంటి వాటికి కూడా ఇది కారణమవుతుంది. అలానే అరటి పండ్లను తీసుకోవడం వల్ల హార్ట్ ఎటాక్ మరియు స్ట్రోక్ వంటి సమస్యల రిస్క్ తగ్గుతుంది కాబట్టి మీరు రెగ్యులర్‌గా అరటి పండ్లను తీసుకోవడం మంచిది. అయితే పురుషులకంటే కూడా మహిళలు అరటి పండ్లు తీసుకోవడం వల్ల చక్కటి ప్రయోజనం పొందవచ్చు అని స్టడీ చెపుతోంది. ఏది ఏమైనా ఆరోగ్య నిపుణులు సాల్ట్‌ని తగ్గించమని చెబుతున్నారు. ఇక ఇది ఇలా ఉంటే అరటి పండులో పొటాషియం ఎక్కువగా ఉంటుంది దీంతో యూరిన్ ద్వారా సోడియం బయటికి వస్తుంది.

**జీర్ణ సమస్యలు దూరం..** అరటి పండ్లను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది అరటి పండ్లలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది అలానే నీటి శాతం కూడా ఎక్కువగా ఉంటుంది. ఈ రెండు అరటిపండ్లలో ఎక్కువగా ఉండడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. ఒక మీడియం సైజు అరటి పండు తీసుకుంటే మనకి రోజులో కావాల్సినంత ఫైబర్ 10 శాతం అందుతుంది. ఎక్కువ ఫైబర్ ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ఇన్ఫ్లమేటరీ బవెల్ డిసీజ్ తగ్గుతుందని స్టడీ చెబుతోంది. అలానే అరటి పండ్లను తీసుకోవడం వల్ల గ్యాస్, బ్లోటింగ్ వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అల్సర్‌ని కూడా అరటి పండు తొలగిస్తుంది. అల్సర్‌తో బాధపడే వాళ్ళు అరటి పండ్లను తినొచ్చు పైగా అరటి పండ్లను తినడం వల్ల అల్సర్‌కి కారణమైన యాసిడ్ల ఉత్పత్తి అవ్వకుండా అడ్డుకుంటుంది అరటిపండు.

**డయాబెటిస్ రాకుండా..** అరటి పండ్లను తీసుకోవడం వల్ల డయాబెటిస్ రాకుండా కూడా ఉంటుంది ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది కనుక తీసుకుంటే బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గుతాయి. అలాగే అధిక ఫైబర్ ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ రాకుండా ఉండొచ్చు. డయాబెటిస్ ఉన్న వాళ్ళు మాత్రం మోడరేషన్‌లో మాత్రమే అరటి పండ్లను తీసుకోవాలి గుర్తుంచుకోండి.

**బీపీ కంట్రోల్..** అరటి పండ్లు తినడం వల్ల వీటిని కూడా కంట్రోల్లో ఉంచుకోవచ్చు. చాలా మంది ఈ సమస్యతో బాధ పడుతున్నారు అటువంటి వాళ్ళు ఇబ్బందులు కలగకుండా ఉండాలంటే తప్పకుండా అరటి పండ్లను తినాలి. పొటాషియం ఇందులో ఎక్కువగా ఉంటుంది కనుక మీకు సహాయం చేస్తుంది. పొటాషియం సమృద్ధిగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల కార్డియో వాస్క్యులర్ సమస్యలను తగ్గిస్తుంది. తద్వారా బీపీ కంట్రోల్లో ఉంటుంది.

అదే విధంగా హై బీపీ సమస్యతో బాధ పడే వాళ్ళు ఉప్పుని తగ్గించడం మంచిది సాల్ట్ ఎక్కువ ఉండే ఆహార పదార్థాలను తీసుకోకపోవడం వల్ల అద్భుతమైన లాభాలను మీరు పొందొచ్చు. బీపీ కూడా కంట్రోల్లో ఉంటుంది. ఒక మీడియం సైజు అరటి పండులో రోజుకి అవసరం అయ్యేంత పొటాషియమ్‌లో 10 శాతం మీకు అందుతుంది. కాబట్టి తప్పకుండా రెగ్యులర్‌గా ఒక అరటి పండును తీసుకోండి. అరటి పండ్లని మనం రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల బ్లడ్ ప్రెషర్ తగ్గుతుంది. కాన్సర్ మరియు హార్ట్ ఎటాక్ రిస్క్ కూడా తగ్గుతుంది. ఇక ఇది ఇలా ఉంటే పొటాషియం అధిక శాతంలో అరటి పండ్ల లో ఉంటుంది. నిజానికి ఒక అరటి పండ్ల లో 455 మిల్లీ గ్రాముల పొటాషియం ఉంటుంది. మన గుండె ఆరోగ్యం పొటాషియంపై ఆధారపడి ఉంటుంది. పొటాషియం ఏం చేస్తుందంటే ఆర్టెరీస్ బాగా పని చేసేలా చేస్తుంది. అలానే న్యూరాన్స్, మజిల్స్‌కి పోషక పదార్థాలను పంపిస్తుంది. కిడ్నీలలో బ్లడ్ ఫిల్టరేషన్ అవ్వడానికి కూడా ఇది సహాయం చేస్తుంది.

**క్యాన్సర్ రిస్క్ దూరం..** క్యాన్సర్ రిస్క్ తగ్గడానికి కూడా అరటి పండు సహాయం చేస్తుంది అలానే రక్తహీనత సమస్యతో బాధ పడే వాళ్ళు అరటి పండు తీసుకుంటే ఈ రక్తహీనత సమస్య తగ్గుతుంది. అంతేకాకుండా, డిప్రెషన్ సమస్యతో బాధపడే వాళ్ళు అరటిపండ్లు తింటే డిప్రెషన్ నుండి బయటపడవచ్చు. అలాగే ఒత్తిడి కూడా ఉండదు. ఈ మధ్యకాలంలో చాలా మంది ఒత్తిడితో ఇబ్బంది పడుతున్నారు. నిజానికి ఆఫీస్‌లో పని వల్ల ఇంట్లో పనుల వల్ల ఎంతో ఒత్తిడి కి చాలా మంది గురవుతున్నారు. అటువంటప్పుడు అరటి పండ్లు తింటే ఒత్తిడి నుండి బయట పడడానికి అవుతుంది. అరటి పండ్లను తీసుకోవడం వల్ల జ్ఞాపక శక్తిని కూడా పెంచుకోవచ్చు. కనుక జ్ఞాపక శక్తి తక్కువగా ఉన్నవాళ్లు రెగ్యులర్‌గా అరటి పండ్లు తీసుకోవడం మంచిది అదే విధంగా అరటి పండ్లను తీసుకోవడం వల్ల మూడ్ రెగ్యులేట్ అవుతుంది.

**గర్భిణీలకు ఉపయోకరం..** అరటి పండ్లను తినడం వల్ల గర్భిణీలు కూడా ఎంతో ప్రయోజనం పొందవచ్చు. అరటి పండ్లలో ఉండే విటమిన్ బీ6 గర్భిణీలకు ఎంతో ప్రయోజనం కల్పిస్తుంది. అలానే పీఎంఎస్ సమస్యను తొలగించడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. అలానే అరటి పండ్లని ఆరోగ్యానికి మాత్రమే కాకుండా అందానికి కూడా ఉపయోగిస్తారు. చాలా మంది ఫేస్ ప్యాక్ కింద కూడా వాడుతూ ఉంటారు. ఇలా కూడా అరటి పండు మనకి ఉపయోగ పడుతుంది.

చూశారు కదా.. అరటి పండ్ల వల్ల ఎంత ప్రయోజనమో అని... కాబట్టి రోజుకొక ఆపిల్ తినడం ఎంత ముఖ్యమో అరటి పండు తినడం కూడా అంతే ముఖ్యం కాబట్టి తప్పని సరిగా అరటి పండుని ఏదో ఒక రూపంలో మీ డైట్‌లో చేర్చుకొని సమస్యల నుంచి బయటపడొచ్చు. తద్వారా సమస్యలేమీ లేకుండా ఆరోగ్యంగా ఉండడానికి అవుతుంది.

# వర్షాకాలంలో కాళ్లకు ఫంగస్ ఇన్‌ఫెక్షన్ ముప్పు, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి



వర్షాకాలం వస్తే ఆరోగ్యపరంగానే కాకుండా చర్మ సంరక్షణకు కూడా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా కాళ్లలో..కాలి వేళ్లలో ఫంగల్ ఇన్‌ఫెక్షన్ సమస్య వెంటాడుతుంటుంది.

వర్షాకాలంలో చర్మ సంరక్షణతో పాటు ఆరోగ్య పరిరక్షణ చాలా అవసరం. ముఖ్యంగా కాళ్ల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే వర్షాకాలంలో కాళ్లకు ఫంగల్, బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ ముప్పు ఎక్కువగా ఉంటుంది. వర్షం నీళ్ళు లేదా బురద నీళ్లలో మనకు తెలియకుండానే కాళ్లు ఎక్కువగా ఎక్స్‌పోజ్ అవుతాయి. ఫలితంగా కాళ్లలో ఫంగల్ ఇన్‌ఫెక్షన్ సమస్య అధికమౌతుంది. ఫంగల్ ఇన్‌ఫెక్షన్ల నుంచి ఎలా ఉపశమనం పొందాలో ఇప్పుడు పరిశీలిద్దాం.

ఉప్పులో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు అధికం. ఫంగల్ ఇన్‌ఫెక్షన్ సోకకుండా ఉప్పు ఉపయోగపడుతుంది. కాళ్లకు ఏ విధమైన ఇన్‌ఫెక్షన్ సోకకుండా కాపాడుకునేందుకు ఒక టబ్ నీళ్లలో కొద్దిగా ఉప్పు వేసి కలపాలి. ఆ నీళ్లలో మీ కాళ్లు పెట్టుకుని దాదాపు 20 నిమిషాలుంచాలి. ఇలా చేయడం వల్ల కాళ్లకు ఫంగస్ లేదా ఇన్‌ఫెక్షన్ సోకకుండా ఉంటుంది. అదే సమయంలో మీ కాలి మడమలు కూడా పరిశుభ్రంగా ఉంటాయి.

ఇక మార్నింగ్ వాకింగ్ చేసేటప్పుడు కొంతమంది పచ్చిగడ్డిపై చెప్పుల్లేకుండా నడుస్తుంటారు. వర్షాకాలంలో ఇలా చేయకూడదు. ఎందుకంటే వర్షాకాలంలో కాళ్లకు ఆఛ్చాదన లేకుండా నడవటం వల్ల ఇన్‌ఫెక్షన్ ముప్పు ఉంటుంది. ఇక మరో ముఖ్యమైన విషయం గోర్లను ఎప్పుడూ కట్ చేస్తుండాలి. ఎందుకంటే వర్షాకాలంలో గోర్లు కాస్త బలహీనంగా ఉండి త్వరగా విరిగే అవకాశాలున్నాయి. లేదా ఇన్‌ఫెక్షన్, ఫంగస్ గోర్లలో చేరుకుని ఇబ్బందిగా మారవచ్చు. అందుకే గోర్లు ఎప్పుడూ కట్ చేస్తుంటే శుభ్రంగా ఉండేందుకు అవకాశముంటుంది.

వర్షాకాలంలో ఎప్పుడు వర్షం వస్తుందనేది ఎవరూ ఊహించలేరు. అందుకే ఎప్పుడూ కాళ్లను పూర్తిగా కవర్ చేయని చెప్పులు లేదా షూస్ వాడాలి. ఫలితంగా కాళ్లకు అవసరమైన స్వచ్ఛమైన గాలి తగులుతుంది.

# రోజూ ఉదయం ఈ నీళ్లు తాగితే.. యూరిక్ యాసిడ్ కరుగుతుంది..!



రక్తంలో యాసిడ్ పెరిగితే.. హైపర్యూరిసెమియా అంటారు. ఈ రోజుల్లో శరీరంలో యూరిక్ యాసిడ్ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. కిడ్నీలు యూరిక్ యాసిడ్‌ను సమర్థవంతంగా తొలగించలేనప్పుడు మన శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు చాలా వరకు పెరుగుతాయి. యూరిక్ యాసిడ్... మన శరీరం సహజంగా విసర్జించే వ్యర్థ పదార్థాల్లో ఇది కూడా ఒకటి. మనం తీసుకునే ఆహార పదార్థాల్లోని 'ప్యూరిన్' అనే రసాయనం విచ్ఛిన్నం అయినప్పుడు యూరిక్ యాసిడ్ ఏర్పడుతుంది. ఇది ఎప్పటికప్పుడు మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతుంది. విసర్జన సరిగా జరగకపోతే.. యూరిక్ యాసిడ్ రక్తంలోనే నిలిచిపోతుంది. క్రమంగా ఇవి స్ఫటికాలుగా మారి కీళ్లు, కీళ్ల చుట్టూ ఉండే కణజాలాల్లో పేరుకుపోతాయి. దీనికి చాలా కారణాలు ఉన్నాయి.. ప్యూరిన్ అధికంగా ఉండే ఆహారం ఎక్కువగా తీసుకోవడం, అధిక బరువు, డయాబెటిస్, ఆల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం వల్ల ఈ సమస్య వచ్చే అవకాశం ఉంది.

**ఈ సమస్యలు వస్తాయ్..** శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరుగితే అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. గౌట్, గుండె సమస్యలు, కిడ్నీ సమస్యలు, కడుపులో మంట, కిడ్నీలో రాళ్లు, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, డయాబెటిస్, హైపోథైరాయిడిజం, కొన్ని రకాల క్యాన్సర్, సోరియాసిస్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. సాధారణంగా పురుషులలలో పురుషులలో 3.4-7.0 mg వరకు యూరిక్ యాసిడ్, మహిళల్లో 2.4- 6.0 mg వరకు యూరిక్ యాసిడ్ ఉంటే ఎటువంటి ప్రమాదం ఉండదు. శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయులు పెరిగితే కొన్ని ఇంటి చిట్కాలతో తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**యాపిల్ సైడర్ వెనిగర్..** యాపిల్ సైడర్ వెనిగర్ సహజమైన క్లెన్సర్, డిటాక్సిఫైయర్‌లా పనిచేస్తుంది. ఇందులో ఉండే యూసిడ్‌కు, యూరిక్ యాసిడ్‌ను విచ్ఛిన్నం చేసే సామార్థ్యం ఉంది. ఒక టీస్పూన్ ఆపిల్ సైడర్ వెనిగర్‌ను ఒక గ్లాసు నీటిలో వేసి కరిగించాలి. ఈ నీరు రోజుకు 2 నుంచి 3 సార్లు తాగితే మంచిది. యూరిక్ యాసిడ్ నియంత్రణలోకి వచ్చే వరకు ఈ నీరు తాగుతూ ఉండండి.

**నిమ్మకాయ..** నిమ్మకాయ శరీరంలో యూరిక్ యాసిడ్‌ను తగ్గించడానికి సహాయపడుతుందని ఓ అధ్యయనం వెల్లడించింది. నిమ్మకాయ తీసుకుంటే.. శరీరంలో ఆల్కలీన్ ప్రభావం పెరుగుతుంది, దీని వల్ల శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు తగ్గుతాయి. నిమ్మకాయలో ఉండే.. విటమిన్ సీ యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో నిమ్మరసం కలపాలి. ఉదయం ఖాళీ కడుపుతో ఈ నీరు తాగండి. ఈ నీరు వారం రోజులు తాగితే.. తేడా మీకే తెలుస్తుంది.

**ఆలివ్ ఆయిల్..** NCBI నివేదిక ప్రకారం, ఆలివ్ ఆయిల్ యూరిక్ యాసిడ్‌ను తగ్గించడంలో సమర్థవంతంగా పనిచేస్తుంది. ఇందులో విటమిన్ ఇ, విటమిన్ కె, ఐరన్, ఒమేగా 3, ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి యూరిక్ యాసిడ్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. వంటలో నెయ్యి, ఎడిబుల్ ఆయిల్‌కు బదులుగా ఆలివ్ ఆయిల్ ఉపయోగిస్తే మంచిది.

**బేకింగ్ సోడా..** శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు తగ్గించడానికి బేకింగ్ సోడా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో పాటు గౌట్ నొప్పిని తగ్గించడానికి బేకింగ్ సోడా సహాయపడుతుందని అంటున్నారు. బేకింగ్ సోడా ఆల్కలీన్ స్థాయిని నిర్వహిస్తుంది, దీని వల్ల యూరిక్ యాసిడ్ కరుగుతుంది. ఒక గ్లాసు నీటిలో ఒకటి లేదా అర టీస్పూన్ బేకింగ్ సోడా వేసి కలపండి. ప్రతి రెండు నుంచి నాలుగు గంటలకు ఈ నీరు తాగండి. ఇలా చేస్తే శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయులు తగ్గుతాయి.

# జీలకర్రతో నిమ్మకాయ, కరివేపాకు, ధనియా నీళ్లు తాగితే.. 15 రోజుల్లో అధిక బరువుకు చెక్



ఆధునిక పోటీ ప్రపంచంలో ఎక్కడ చూసినా ప్రధానంగా కన్పించే సమస్య అధిక బరువు. బరువు తగ్గించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. కానీ జీలకర్రతో అద్భుతంగా బరువు తగ్గించవచ్చని చాలా తక్కువమందికి తెలుసు.

భారతీయుల ప్రతి కిచెన్‌లో తప్పకుండా ఉంటుంది జీలకర్. ఆహార పదార్ధాల రుచి పెంచేందుకు జీలకర్ర వినియోగించడం అలవాటే. అయితే జీలకర్ర ఆరోగ్యానికి చాలా మంచిది కూడా. ఇందులో ఉండే మెగ్నీషియం, ఐరన్, కాల్షియం, విటమిన్లు, ఫైబర్, పొటాషియం ఆరోగ్యానికి చాలా మేలు చేకూరుస్తాయి. ఎన్నో రకాల అనారోగ్య సమస్యల్నించి ఉపశమనం కల్గిస్తాయి. జీలకర్ర తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి గణనీయంగా పెరుగుతుంది. ఇక అన్నింటికంటే ముఖ్యమైంది అధిక బరువు సమస్య. ఈ సమస్య నుంచి గట్టెక్కేందుకు జీలకర్ర అద్భుతంగా పనిచేస్తుందంటున్నారు ఆయుర్వే వైద్య నిపుణులు.

**జీలకర్ర-కరివేపాకు నీళ్లు :** జీలకర్ర, కరివేపాకు నీళ్లతో బరువు సులభంగా తగ్గించుకోవచ్చు. దీనికోసం రాత్రి నిద్రపోయేముందు ఒక గ్లాసు నీళ్లలో ఒక స్పూన్ జీలకర్ర, కొన్ని కరివేపాకు ఆకులు వేసి ఉంచాలి. ఉదయం ఈ నీటిని కాచి తాగాలి. ఈ మిశ్రమాన్ని రోజూ క్రమం తప్పకుండా తాగడం వల్ల శరీరం మెటబోలిజం వృద్ధి చెందుతుంది. దాంతోపాటు బరువు గణనీయంగా తగ్గుతారు.

**జీలకర్ర-ధనియా నీళ్లు :** జీలకర్ర, ధనియాలు రెండింటితోనూ అధిక బరువు తగ్గించుకోవచ్చు. బరువు తగ్గేందుకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా ధనియా-జీలకర్ర నీళ్లను తాగాల్సి ఉంటుంది. రాత్రి కొద్దిగా జీలకర్ర, ధనియాలను నీళ్లలో వేసి ఉంచాలి. ఉదయం ఆ నీళ్లను పరగడుపున తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల బరువు నియంత్రణలో ఉంటుంది.

**జీలకర్ర నిమ్మకాయ నీళ్లు :** నిమ్మకాయతో కూడా బరువు తగ్గించుకోవచ్చంటున్నారు ఆయుర్వేద వైద్య నిపుణులు. దీనికోసం రాత్రి పూట రెండు స్పూన్ల జీలకర్రను గ్లాసు నీటిలో వేసి ఉంచాలి. ఉదయం ఈ నీటిని వడపోసి..కొద్దిగా నిమ్మకాయ పిండుకుని తీసుకోవాలి. ఇలా ప్రతిరోజూ ఉదయం పరగడుపున తీసుకుంటే మంచి ఫలితాలుంటాయి. అధిక బరువు సమస్య నుంచి గట్టెక్కేందుకు జీలకర్రతో ఈ మూడు విదానాలు మంచి ఫలితాలనిస్తాయి.

## కాకినాడ ఎల్ఐసిలో ఆజాదీ కా అమృత్ మహోత్సవం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు "అజా దీ కా అమృత్ మహోత్సవ్" ను కాకినాడ జీవిత భీమా సంస్థ ప్రధాన కార్యాలయం వారు తమ సిబ్బంది తో నిర్వహించారు. ఇందులో భాగంగా కాకినాడ బాలాజీ చెరువు సెంటర్ నుండి సంస్థ కార్యాలయం వరకు తమ సిబ్బందితో ఊరేగింపు గా బైక్ రాలీ జాతీయ జెండాలు తో నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాజమహేంద్రవరం డివిజన్ కార్యాలయము సీనియర్ డివిజన్ మానేజర్ బి. ప్రసాదరావు పాల్గొన్నారు.ఇంకా పి. వేంకటేశ్వరులు, ప్రసాదు, సుబ్రమణ్యం మరియు కాకినాడ సంస్థ సిబ్బంది డి.చిట్టిబాబు, కే.రాఘవేంద్రరావు, యానాం శాఖ మేనేజర్ పి. రామానుజరావు పాల్గొన్నారు. బైక్ ర్యాలీ అనంతరం కాకినాడ ప్రధానశాఖలో జరిగిన సమావేశం లో 75 వసంతాల స్వాతంత్ర దినోత్సవ విశిష్టతను తెలియజేస్తూ స్వాతంత్ర సమరంలో అమరులైన వీరుల త్యాగాలను గుర్తు చేసుకుని నివాళులు అర్పించారు. అలాగే ఇంటింటికీ జెండా ఇంటింటికీ భీమా అంటూ నినదించారు. నాగేశ్వరరావు మేనేజర్ ఇన్ సేల్స్ ఏజెంట్లనుద్దేసించి మాట్లాడుతూ భీమా ఆవశ్యకతను అందరికీ అర్థమయ్యేలా తెలియాలని విజ్ఞప్తి చేశారు.

## గడప గడపనా ప్రజా సంక్షేమం, ప్రజల ముంగిటకే మన ప్రజా ప్రభుత్వం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** అజ్జాడ గ్రామంలో మొదటి రోజున గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టేందుకు విచ్చేసిన ఎమ్మెల్యేఅలజంగి జోగారావు కి పూలమాలలు వేసి, విజయ కుంకుమ దిద్ది గ్రామంలోకి ఘనంగా స్వాగతం పలికిన గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు, కార్యకర్తలుఎమ్మెల్యే అలజంగి జోగారావు గ్రామంలో గడప గడపకి వెళ్లి ప్రజలను కలుసుకుని, వారు పొందిన సంక్షేమ పథకాలను తెలియచేస్తూ ప్రతీ గడపలో ప్రజల వద్దనుంచి దీవెనలు స్వీకరిస్తున్నారు.

బలిజపేట రూరల్: మండలం పరిధిలో ఇప్పటికే గత వారం రోజులుగా వరుసగా 3 సచివాలయంల పరిధిలో గల గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టి దిగ్విజయంగా పూర్తి చేసుకుని ఈరోజు అజ్జాడ సచివాలయం పరిధిలో బుధవారం ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంను ప్రారంభం చేయడం జరిగినది. కార్యక్రమానికి తమ గ్రామం విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామ సర్పంచ్ అక్కేన జగన్, ఎంపీటీసీ సభ్యులు అక్కేన గణేష్, మాజీ సర్పంచ్ అక్కేన యళ్ళంనాయుడు, వైస్ సర్పంచ్ రణదేవ్ లక్ష్మణరావు, పిఏసిఎస్ ఛైర్మన్ ఆలుబిల్లి వెంకటరమణ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు అంతా కలిసి ఎంతో అభిమానంతో ఎమ్మెల్యే కి ఏదురోచ్చి మరీ పూలమాలలతో ఎమ్మెల్యే ని సత్కరించి ఘనంగా గ్రామంలోకి స్వాగతం పలికి ఎస్సీ వీది వద్ద నుంచి గడప గడపకు కార్యక్రమం ప్రారంభం చేసారు.ఎమ్మెల్యే అలజంగి జోగారావు గడప గడపకు వెళ్లి మన సీఎం వైయస్ జగన్ నాయకత్వంలో 3 ఏళ్ల పరిపాలన కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు కలిగిన ప్రయోజనాన్ని తెలియచేయడంతో పాటు ప్రతీ గడపలో ఆయా కుటుంబ సభ్యులు పొందుతున్న పథకాల వివరాలతో సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి సంతకం చేసిన కరపత్రాన్ని స్వయానా ఎమ్మెల్యే చేతులు మీదుగా లబ్ధిదారులకు అందచేసి మన సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ని మీరంతా మనస్ఫూర్తిగా మరొకసారి దీవించాలి అని మళ్లీ సీఎం గా గెలిపించు కోవాలని కోరడం జరిగినది. అలానే ప్రతీ గడప వద్దనా ప్రజలకు అందుతున్న పథకాలపై ఆరాతీస్తూ, అవి సక్రమంగా అందుతున్నవీ లేనిదీ అలానే ఏమైనా సమస్యలు ఉంటే అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటుగా చిన్న చిన్న సమస్యలకు అక్కడికి అక్కడే పరిష్కారం చేసి చూపి ప్రజల మన్ననలు చూర గొంటున్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల జడ్పిటిసి సభ్యులు అలజంగి రవికుమార్, ఎంపీపీ గుడివాడ నాగమణి, మండల పార్టీ అధ్యక్షులు పి మురళి కృష్ణ, సర్పంచ్లు అలజంగి సుందరరావు, కురిటి మోహనరావు, రంబ శ్రీనివాసరావు, పోల రామకృష్ణ, బలగ శ్రీనివాసరావు, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ గుడుపూరు గంగయ్య, మండల అధికారులు ఎంపిడిఓ భాను మూర్తి, ఏపిఓ కేశవరావు, మండల సబ్ ఇన్స్పెక్టర్, హౌసింగ్ ఇన్స్పెక్టర్, వివిధ శాఖల అధికారులు, వైసీపీ సీనియర్ నాయకులు గుడివాడ జగన్, బోనంగి తమ్మి నాయుడు, గుల్ల లక్ష్మణరావు, పి ఈశ్వరరావు, ఆలుబిల్లి శ్రీను, చింతాడ కిషోర్, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగనన్న తోడు క్రింద రూ.7.04 కోట్లు

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఐదవ విడత జగనన్న తోడు క్రింద రూ.7.04 కోట్లను ఆర్థిక సహాయంగా 7,038 మంది లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. జగనన్న తోడు ఆర్థిక సహాయం కార్యక్రమం బుధ వారం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లిలో ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయం నుండి ప్రారంభించారు. పార్వతీపురంలో గిరి మిత్ర సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ జగనన్న తోడు నిధులను సద్వినియోగం చేసుకోవాలని, కుటుంబాలు ఆర్థికంగా ముందంజ వేయుటకు అనువుగా మలచుకోవాలన్నారు. చిరు సహాయంతో రోజు రోజుకు ప్రగతి పథంలో ముందుకు సాగాలని కోరారు. జిల్లాలో పార్వతీపురం నియోజకవర్గంలో 2228 మందికి రూ.2.23 కోట్లు అందగా బలిజిపేట మండలంలో 313 మందికి రూ.31.30 లక్షలు, పార్వతీపురం మండలంలో 593 మందికి రూ.59.30 లక్షలు,



పార్వతీపురం పట్టణంలో 906 మందికి రూ.90.60 లక్షలు, సీతానగరం మండలంలో 416 మందికి రూ.41.60 లక్షలు, సాలూరు నియోజకవర్గంలో 1649 మందికి రూ.1.65 కోట్లు అందగా సాలూరు మండలంలో 294 మందికి రూ.29.40 లక్షలు, సాలూరు పట్టణంలో 980 మందికి రూ.98 లక్షలు, మక్కువ మండలంలో 141 మందికి రూ.14.10 లక్షలు, పాచిపెంట మండలంలో 234 మందికి రూ.23.40 లక్షలు, పాలకొండ నియోజకవర్గంలో 2258 మందికి రూ.2.26 కోట్లు అందగా సీతంపేట మండలంలో 274 మందికి రూ.27.40 లక్షలు, వీరఘట్టం మండలంలో 609 మందికి రూ.60.90 లక్షలు, భామిని మండలంలో 107 మందికి రూ.10.70 లక్షలు, పాలకొండ మండలంలో 179 మందికి రూ.17.90 లక్షలు, పాలకొండ పట్టణంలో 1089 మందికి రూ.1.09 కోట్లు, కురుపాం నియోజకవర్గంలో 903 మందికి రూ.90.30 లక్షలు అందగా గరుగుబిల్లి మండలంలో 345 మందికి రూ.లక్షలు, గుమ్మలక్ష్మి పురం మండలంలో 251 మందికి రూ.25.10 లక్షలు, జియ్యమ్మవలస మండలంలో 47 మందికి రూ.4.70 లక్షలు, కొమరాడ మండలంలో 64 మందికి రూ.6.40 లక్షలు, మండలంలో 196 మందికి రూ.1.96 కోట్లు నేరుగా ఖాతాల్లో జమ అయ్యాయి. మొత్తం ఐదు విడతల్లో ఇప్పటి వరకు 26,238 మందికి రూ.7.39 కోట్లు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై.సత్యం నాయుడు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కాకాని వెంకటరత్నం గొప్ప ప్రజా నాయకుడు

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** కాకాని వెంకటరత్నం గొప్ప ప్రజా నాయకులు అని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. అజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా జరుగుతున్న ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం వేడుకలు మూడవ రోజున కాకాని వెంకటరత్నం జయంతి కార్యక్రమం బుధ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి వెంకట రత్నం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమృత్ మహోత్సవ కార్యక్రమంలో దేశం కోసం పోరాటం చేసి గర్వించ దగిన నాయకులను స్మరించు కోవడం ముదావాహమన్నారు. దేశాన్ని విదేశీ కబంధ హస్తాల నుండి విడిపించుటకు వారు చేసిన కృషి అమోఘమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోనూ, జిల్లాలోను అనేక మంది మహోన్నత దేశ భక్తులు ఉండటం గర్వకారణమని అందులో కాకాని వెంకటరత్నం ఒకరని చెప్పారు. ఒక సాధారణ



వ్యవసాయ కుటుంబంలో జన్మించినప్పటికి గొప్ప దేశ భక్తి కలిగిన వ్యక్తి అని కొనియాడారు. వెంకటరత్నం మహాత్మ గాంధీ ఉపదేశాలతో స్ఫూర్తి పొంది 1924లో రాజకీయ ప్రవేశం చేశారని,1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని రెండేళ్ళ జైలు శిక్ష అనుభవించారని చెప్పారు. క్విట్ ఇండియా ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారని తెలిపారు. 1955 లో ఆంధ్ర రాష్ట్ర శాసన సభకు జరిగిన తొలి ఎన్నికల్లో ఉయ్యూరు నుండి శాసన సభకు ఏన్నికకావడమే కాకుండా అనంతరం వ్యవసాయ, పశు పోషక, పాలసేకరణ శాఖకు మంత్రిగా పనిచేశారని చెప్పారు. 1972లో జరిగిన జై ఆంధ్ర ఉద్యమంలో వీరు కీలకంగా వ్యవహరించి మంత్రిపదవికి సైతం రాజీనామా చేశారని చెప్పారు. నిరంతరం ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. మహోన్నత దేశ భక్తి కలిగిన నాయకులను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే ఒక ఉన్నతమైన దేశంగా తీర్చి దిద్దాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జల్లేపల్లి వెంకట రావు, జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, జిల్లా విద్యా శాఖ అధికారి పి. బ్రహ్మాజీ రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ప్రణాళిక అధికారి వీర్రాజు, జిల్లా ప్రజా రవాణా అధికారి టి.వి.ఎస్.సుధాకర్, క్రీడల చీఫ్ కోచ్ ఎస్. వేంకటేశ్వర రావు, జిల్లా రిజిస్ట్రార్ ఎం.ఎస్. కె. పూర్ణ చంద్, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న తోడు - చిరు వ్యాపారులకు ఊరట



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** జగనన్న తోడుతో చిరు వ్యాపారులకు ఊరట కలిగింది. వడ్డీ వ్యాపారుల నుండి అధిక వడ్డీకి డబ్బులు తీసుకోవడం, వచ్చిన లాభం సైతం వడ్డీలు చెల్లింపులకు సరిపోక పోవడం జరిగేది. వీటన్నిటి నుండి చిరు వ్యాపారులకు ఊరట లభించింది. జగనన్న నాలుగు కాలాల పాటు ముఖ్య మంత్రిగా ఉండాలని, మాకు, మా కుటుంబాలకు తోడు, నీడగా ఉండాలని ఆకాంక్షిస్తున్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో జరిగిన జగనన్న తోడు 5వ విడత రుణాల పంపిణీ కార్యక్రమంలో పలు చిరు వ్యాపారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జగనన్న తోడు ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల మనోభావాలు వ్యక్తీకరించారు. వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. గరుగుబిల్లి మండలం గొట్ట వలస గ్రామంకు చెందిన గొట్టపు సుజాత మాట్లాడుతూ నేను బట్టల వ్యాపారం చేస్తున్నానని చెప్పారు. వస్తున్న ఆదాయంతో నేను నా కుటుంబం సంతోషంగా జీవిస్తున్నామని జగనన్న ప్రభుత్వం వచ్చినప్పటి నుండి విద్యా దీవెన క్రింద రూ.40 వేలు, డ్వాక్రా సున్నా వడ్డీ క్రింద రూ.8 వేలు ఇలా పలు రకాల పథకాల ద్వారా లబ్ధి పొందడం జరిగిందన్నారు. గతంలో వ్యాపారం నిమిత్తం వడ్డీ వ్యాపారుల దగ్గర నుంచి అధిక వడ్డీకి తీసుకొనే వారమని, వచ్చిన లాభం మొత్తం వడ్డీ చెల్లింపుకే సరిపోయేదని చెప్పారు. రోజు వారి 100 రూపాయలు కూడా మిగిలేవి కావనీ ఇప్పుడు నెలకు రూ.15 వేలు వరకు సంపాదిస్తు కుటుంబం మొత్తం ఆనందంగా జీవిస్తున్నామని తెలిపారు. పార్వతీపురం మండలం లచిరాజు పేట గ్రామానికి చెందిన కర్రి గౌరమ్మ మాట్లాడుతూ గతంలో నేను కూరగాయల వ్యాపారం కోసం అధిక వడ్డీకి తెచ్చి వ్యాపారం చేసి వచ్చిన సొమ్ము మొత్తం వడ్డీకి చాలక అప్పుల పాలు కాగా ఇప్పుడు జగనన్న తోడు, తోడుగా నిలిచి వ్యాపారం ఒత్తిడి లేకుండా చేస్తూ లాభాలు పొందుతూ కుటుంబం సంతోషంగా ఉందన్నారు. వడ్డీ వ్యాపారుల బాద నుండి విముక్తి కలిగిందని, అంతేకాకుండా చేయూత కింద రూ.51 వేల అందగా సున్నా వడ్డీ క్రింద రూ.3,200, పింఛను రూ.2500 తీసుకుంటున్నానని సంతోషం వ్యక్తం చేశారు.కురుపాం మండలం కస్పగదబ వలస గ్రామంకు చెందిన జీ.లక్ష్మీ జగనన్న తోడు ద్వారా ఋణం తీసుకొని అప్పడాల వ్యాపారం చేస్తున్నట్లు చెప్పారు. గతంలో కంటే లాభసాటిగా ఉందని పేర్కొన్నారు.

గతంలో అధిక వడ్డీకి డబ్బులు తీసుకొని వ్యాపారం చేయడంతో కనీసం రూ.100 కూడా మిగిలేవి కాదని, ఇప్పుడు నెలకు 15 వేల రూపాయలు వరకు లాభం వస్తుందని చెప్పారు. జగనన్న సున్నా వడ్డీ క్రింద 2 వేల రూపాయలు అందాయని సంతోషం వ్యక్తం చేశారు.

పార్వతీపురం. మండలం గోపాలపురం గ్రామానికి చెందిన బి.మహాదేవి తనకు జగనన్న తోడు ద్వారా 10 వేల రూపాయలు రుణం తీసుకొని పాల వ్యాపారం చేస్తూ నెలకు 5 వేల నుండి 10 వేల రూపాయల వరకు సంపాదిస్తు కుటుంబాన్ని పోషిస్తున్నానని చెప్పారు. గతంలో అధిక వడ్డీకి డబ్బులు తెచ్చేవారమని జగనన్న రాకతో అటువంటి కష్టాలు గట్టెక్కాయని పేర్కొన్నారు. ఇప్పుడు ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి ఆర్థికంగా అదుకుంటుందని, తన కుమారునికి విద్యా దీవెన క్రింద 20వేల రూపాయలు వచ్చాయని చెప్పారు. జగనన్న సున్నా వడ్డీ కూడా అందిందని సంతోషం వక్తం చేశారు. పార్వతి పురం పట్టణానికి చెందిన షేక్ అలీమ జగనన్న తోడు ద్వారా 10వేలు, చేయూత ద్వారా 37,500 రూపాయలు, స్త్రీ నిధి ద్వారా 50 వేల రూపాయలు పొందానని తెలిపారు. మటన్ వ్యాపారం చేస్తూ వస్తున్న ఆదాయంతో సంతోషంగా ఉన్నామని చెప్పారు. జగనన్న రాకతో వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే అవసరం లేకుండా పోయిందని పేర్కొన్నారు.

# ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు కాకాని వెంకటరత్నం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, కాకాని వెంకటరత్నం 120 జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలతో ఘన నివాళి అర్పించినఅదనపు ఎస్పీ ఓ.దిలీప్ కిరణ్ స్వాతంత్ర్య సమరయోధుడు కాకాని వెంకట రత్నం 129వ జయంతిని జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 3న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ ఓ.దిలీప్ కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై, కాకాని వెంకట రత్నం చిత్ర పటానికి పూలమాలలు వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఓ.దిలీప్ కిరణ్ మాట్లాడుతూ - మహాత్మా గాంధీజీ స్ఫూర్తితో స్వాతంత్ర్యోద్యమంలో వెంకట రత్నం చురుకుగా పాల్గొన్నారు. 1930లో నిర్వహించిన ఉప్పు సత్యాగ్రహంలో వెంకట రత్నం పాల్గొని, రెండు సంవత్సరాలు జైలు జీవితం గడిపారు. అనంతరం, గాంధీజీ చేపట్టిన క్విట్ ఇండియా ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ప్రచారం చేసి, మూడు సంవత్సరాల జైలు జీవితాన్ని అనుభవించారాన్నారు. మహోన్నత వ్యక్తిత్వం కలిగిన వెంకట రత్నం జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శనీయమని, అహర్నిశలు ప్రజల అభ్యున్నతి కొరకే ఆయన పాటుపడ్డా రన్నారు. చిన్న వయస్సు నుంచే స్వతంత్ర ఉద్యమంలో తన వంతు పాత్రను సమర్ధవంతంగా నిర్వర్తించారని, 1972లో నిర్వహించిన జై ఆంధ్ర ఉద్యమంలో కూడా వెంకట రత్నం గారు క్రియాశీల పాత్ర పోషించారు. ఆ ఉద్యమంలో పాల్గొన్న కొంతమంది విద్యార్థుల మరణ వార్త విని, తట్టుకోలేక 1972 డిసెంబర్ 25న కాకాని వెంకటరత్నం గుండె పోటుతో చివరకు మరణించారని అదనపు ఎస్పీ ఓ.దిలీప్ కిరణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ బి సి ఐ ఎన్.శ్రీనివాసరావు, ఎస్ఐలు దినకర్, విక్రమరావు, ఐ వి జీ శంకరరావు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రముఖ జ్యోతిష్య సిద్ధాంతి సరిపెల్ల రామ్మూర్తి అస్తమయం

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జ్యోతిష మరియు వాస్తు శాస్త్రాలలో ప్రవీనుడిగా ప్రసిద్ధి పొందిన సరిపెల్ల లక్ష్మి ప్రభాకర రామ్మూర్తి సిద్ధంతి వృద్ధా ప్యం కారణంగా స్థానిక రామారావు పేట, నాగేశ్వరరావు వీధి లో గల వారి స్వగృహంలో కన్నుమూశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రామ్మూర్తి అత్యక్రియలు మంగళవారం నిర్వహించి నట్లు వారి కుమారులు తెలిపారు. సిద్ధాంతి రామ్మూర్తి వద్ద అనేకమంది వాస్తు, జ్యోతిష్య శాస్త్రాలలో విద్యనభ్యసించి ప్రజలకు వారి సేవలను అందిస్తున్నారు. రామ్మూర్తి ఉద్యోగరిత్యా మునిసిపల్ స్కూల్లో అధ్యాపకులుగా పనిచేసి అనేకమంది పిల్లలను తీర్చిదిద్దారు. పట్టణంలో గల ప్రముఖులు మరియు వారి శిష్యులు రామ్మూర్తి పార్థివ దేహాన్ని దర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి పెద్ద కుమారుడు రామచంద్ర తండ్రి వలే జ్యోతిష్య, వాస్తు శాస్త్రాల లో ప్రావీణ్యం సంపాదించి, డాక్టరేట్ కూడా సాధించి ప్రజలకు తన సేవలను అందిస్తున్నారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని శిశు సంక్షేమ శాఖ ఐ సి డి పి ఓ బర్ల సత్యవతి అన్నారు. తల్లిపాల వారోత్సవాలు లో భాగంగా బుధవారం పెదబొండపల్లి,పుట్టురు, సుడిగాం, ఎమ్మార్ నగరం తదితర గ్రామాల్లో అన్ని అంగన్వాడి సెంటర్లలో తల్లిపాల వారోత్సవాలు వైద్యాధికారి జలుమూరు కృష్ణం రాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ పి. బంగారమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డలకు తప్పనిసరిగా ఆరు నెలల వరకు తల్లిపాలు తాగించాలి అన్నారు. తద్వారా పిల్లల యొక్క రక్తహీనతను కాపాడుకోవచ్చు అన్నారు. అనంతరం పౌష్టిక లు తో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు విధిగా అంగన్వాడీ సెంటర్లలో పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. శిశువుకు ఆరోగ్యమైన పెరుగుదలకు అనువైన పౌష్టికాహా రాన్ని అందించడానికి తల్లి పాలు దోహదపడతాయి అన్నారు. పిల్లలకు తల్లిపాలు అందించడం వల్ల రోగనిరోధకశక్తిని నుండి కాపాడుతుంది అన్నారు. తల్లిపాల వలన పిల్లలు జీవితాంతం ఆరోగ్యంగా ఉండేందుకు తోడ్పాటునందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుబ్బలక్ష్మి అంగన్వాడి కార్యకర్తలు నీలవేణి, లక్ష్మి, సత్యవతి, గౌరమ్మ ఎం పి హెచ్ ఈ వో గౌరజాన శంకర్రావు మెనీ అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# "స్వయం మంత్రీ స్వయం రాజా"

**విజయ యాత్ర:** వాదోపవాదములు చేసి శత్రువులను జయించమని ఈశ్వరుని ఆజ్ఞ. విష్ణుసన్నిభుడైన వ్యాసభగవానుని బోధ. ఇక జ్ఞాన యుద్ధమే తరువాయి.

ధర్మయుద్ధమైన కురుక్షేత్ర యుద్ధంలో శ్రీకృష్ణపరమాత్మ అండ పాండవులకు లభించినట్లుగానే శివకేశవుల కరుణ శ్రీశంకరాచార్యులకు లభ్యమైంది. అర్జునుని అక్షయ తూణీరాల వంటివి శంకరుని సూత్ర భాష్యాలు. పార్థునకు దివ్యరథాలు ప్రాప్తించి నట్లు శంకరునికి ఉపనిషత్తులు చాలు. పదునెనిమిది అక్షౌహిణుల సేనల పోరాటమది. పదునెనిమిది రోజులుగా సాగినది. పదునెనిమిది అధ్యాయాల భగవద్గీత శంకరుని హృదయంలో చేరింది. ద్రుపద పుత్రుడు ధృష్టద్యుమ్నుడు పాండవ సేనకు అధ్యక్షుడైనాడు.

ఇక్కడ 'స్వయం మంత్రీ స్వయం రాజా' అన్నట్లుగా శ్రీశంకరుడే అన్నీ నిర్వహిస్తాడు. అర్జునునకు తోడుగా నలుగురు సోదరులు ఉండగా ఇక్కడ దిగ్గజాల లాంటి పద్మ పాదాది శిష్యప్రకాండు లున్నారు. పాండవుల పక్షాన ధర్మము ఉన్నట్లే శంకరుని పక్షాన ధర్మముతో కూడిన ఆత్మవిశ్వాస శక్తి ప్రబలంగా ఉన్నాయి.

పాంచజన్యాన్ని మధు సూదనుడు, దేవ దత్తాన్ని విజయుడు పూరించినట్లు ఒక సుముహూర్తాన శ్రీశంకరాచార్యుడు తత్త్వ శంఖారవం చేశారు. ఆ శంఖా రావము కాశీలోనే కాదు యావద్భారత దేశములోని ధర్మ శత్రువుల గుండెలు దద్దరిల్లేలా వినిపిం చింది. విన్న యతులు, యోగులు, ముముక్షువులు, సాధుజనులు కర్ణానందంగా విన్నారు. ఆ అవతార మూర్తి రాకకై చంద్రునికి సముద్రుని లా ఎదురుచూస్తు న్నారు. గంగాస్తవాలు చేసికొంటూ, గంగాస్మర ణలతో తనకు దగ్గరలోనే మెలగు చున్న శంకరసేనను చూచి గంగ ఉత్తుంగ తరంగాలతో ఉప్పొంగి పోతోంది. హరిహరులకు భేదము లేదని ఆచార్యులవారు బోధించేవారు. శంకరాచార్యుని వైష్ణవులు సాక్షాద్విష్ణువుగాను, శైవులు సాక్షాత్తు శివునిగాను భావించి నమస్కరించేవారు. శివుడు, విష్ణువు, సూర్యుడు, గణపతి, అంబిక అనే పంచాయతనాన్ని పూజించమని ఆదేశించేవారు. అందు ఎవరికి ఏది అభిమతమో దానిని ప్రధానంగా ఎంచి అర్చించుకొమ్మన్నారు. ఆనాడు శంకరుని వాక్కు వేదవాక్కు, శంకరాచార్యుల బోధాసుధారసం హృదయాంతరాళాలలో స్థిరీకరించని వారు లేరు. ఎండ మిక్కుటంగా ఉన్నపుడు చెట్లనీడల నాశ్రయించి విశ్రమించేవారు. సూర్యుడస్తమించు వరకు ప్రయాణము సాగిస్తూ సంధ్యను ఉపాసిస్తూ, రాత్రి వేళల గంగాతీరమందే ఉండి నిద్రించువరకు ధర్మ ప్రవచనాలతో కాలక్షేపం చేసేవారు. సర్వభూతాలు ఆ వైదిక వాక్కులకు పరవశమయ్యేవి. దారిలో ఆచార్యుల బోధలు విన్నవారు ఈ శిష్యపరివారంలో చేరి వీరివెంట వచ్చేవారు. శంకరపరివారం అలా దినదినాభివృద్ధి చెందింది. వారు వెళ్ళే దారిలో చరణాద్రి, తరువాత వింధ్యాద్రి కనిపించాయి. ఆచార్యుల వారు శిష్యులకు చెప్పారు వింధ్యాద్రి కథ. అగస్త్యుడు ఎలా ఆ నగాన్ని అణచి వుంచాడో.

**ప్రయాగ మహిమ:** ప్రజాపతి బ్రహ్మ యాగాలనేకం చేసిన చోటు అవడం చేత దానికి ప్రయాగ అనే సార్థకనామం ఏర్పడింది. 'ప్రజాపతి అగ్ని వేది' అని కూడా దానికి నామాంతరం ఉన్నది. ఏ అంత రాయం లేకుండా అక్కడ నిరంతరం అగ్నికుండాలు వెలుగు తుండేవి. నూరు యాగాల ఫలితాన్ని మించిన ఫలం ప్రయాగలో నివసించినవారికి లభిస్తుంది. ఈ రహస్యం తెలిసిన మునులు మున్నగు వారెందరో అక్కడే నివాసం ఏర్పరచుకొని ఉంటారు. చతుర్వేదాధ్యయనం, రాజసూయ యాగం, నిత్యసత్యవ్రతం ఆచరించిన ఫలం ప్రయాగ తీర్థాన్ని దర్శించి సేవిస్తే వస్తుంది. భరతునికి భరద్వాజ మహర్షి విందు చేసినది ఈచోటనే. శ్రీరామ చంద్రుడు తన పాదధూళితో పావనం చేసిన భరద్వాజ ఆశ్రమం ఉన్న చోటు ఇదే. బహ్మ చతుర్వేదాలనూ వెలువరించినది ఇచ్చోటనే. అట్టి పరమ పవిత్ర మైన ప్రయాగను శంకరా చార్యుడు శిష్యగణం తో దర్శించుకొన్నాడు.

**అక్షయ వట వృక్షము:** కల్పాంతంలో సకలమూ నశించగా శ్రీమహావిష్ణుని దయచేత

మార్కండేయమహర్షి మాత్రం సజీవుడై ఉంటాడు. అలా ఉండడానికి ఆశ్రయం ఇచ్చి నశ్వరం కానిది ఆ మహావట వృక్షం. ఆ వటవిటపి కథ అపూర్వం.

మొగలాయిల ప్రభుత్వకాలంలో హైందవ మతాన్ని కూల ద్రోసి వారి మతాన్ని మాత్రమే భారతదేశంలో నిల బెట్టడానికి వారు చేసిన యత్నాలు ఇంతా అంతా కాదు. అగ్బరు పాలనలో జరిగిందిది. ఈ వటవృక్ష మహిమ విని తమ మత వ్యాప్తికి పెద్ద అంత రాయంగా ఇది ఉందనుకొన్నారు. "అగ్బరు ది గ్రేట్!" అనే బిరుదు అంటించారు అగ్బరు కు పాశ్చాత్య చారిత్రకులు. సర్వమత సహనం కల వాడన్న పొల్లు గుణం కూడా ఆ మహావ్యక్తికి ఆపాదించారు. ఆయన చేసిన మతసహన మహాకార్యం ఏమిటి? ఆ వృక్షం ఆర్ష మతానికి ఆలంబనం గా ఉందన్న భావనతో దాని కొమ్మలు నరికించి మ్రోడుగా చేశాడు! మర్రి చావలేదు సరిగదా సహస్రముఖాలుగా చిగిర్చి ఇతోధిక ప్రాబల్యం సంతరించు కొంది.

అగ్బరు గతించినా ఆతురుష్కుల 'మత అసహనగుణం' మాత్రం అంతరించ లేదు! తండ్రికి పట్టిన పిచ్చి వదలని జహంగీరు చెట్టు మొదల్నే నరికించాడు ఔరా! మన మహా విటపి మాత్రం మరింత చైతన్య శోభతో విస్తరిల్లింది. పట్టు వదలని ఆ రాజు మరగకాచిన నూనెనుపోయించాడా తరువు మొదట్లో! అయినా చెక్కు చెదరక నేటికీ కోటలా ఉన్న ఆ చెట్టు అక్షయవృక్ష మనే సార్థకనామంతో విరాజిల్లు తోంది. గంగా యమునా సరస్వతులు ప్రయాగ లో కలిసి త్రివేణీ సంగమమయ్యింది. ఈ తీర్థంలో స్నాన మాడిన వారికి

పరమ కైవల్యపదం లభిస్తుంది. కోరికలతో స్నానమాడితే సఫలీ కృతులవుతారు. లక్షలాది జనాలు నిరంతరమూ వచ్చి ఆ ప్రయాగ గంగలో మునిగి అనంతమైన పుణ్యాలు మూట కట్టుకొనిపోతుంటారు. 'కుంభమేలా' జరిగేది ఇక్కడే. యాత్రికులు హిరణ్యాలు పెట్టి పితృతర్పణాలను అర్పిస్తారు. అమావాస్య నాటికి ప్రయాగ చేరుకొన్న శంకరబృందం త్రివేణీ సంగమ స్నానము ఆచరించారు.

**కుష్ఠురోగి బాగుపడుట:** శిష్యు డొకడు అక్షయ వటవృక్షాన్ని చూద్దా మని వెళ్ళాడు. అక్కడ ఒక కుష్ఠురోగి ఆత్మహత్యాప్రయత్నంలో ఉన్నాడు. కాళ్ళు, చేతులు, శరీరమంతా పుండ్లు పడి రక్తహీన మైన శరీరం తెల్లబడి చెప్పరాని బాధ పడుచున్నాడు. ఎందులకీ పాడు జన్మ అని విరక్తుడై ప్రాణత్యాగానికి సిద్ధ పడిన వానిని చూచి బ్రతికించాలన్న బీజాంకురం శిష్యుని హృదయంలో మొలకెత్తింది.

ఎలాగో గురువుగారి కడకు చేర్చాడా దీనుణ్ణి. శంకరాచార్యుని సన్నిధానంలో ఉన్న వారంతా కుష్ఠురోగిని చూచి దూరంగా తొలగి వెళ్ళారు. శంకరుడు ద్వంద్వా తీతుడు. సుఖము గలిగించే సార్థక నాముడు. దగ్గరకు రమ్మని పిలచాడు. ఏవేవో చికిత్సలు చేశాడు. ఆ చికిత్సల వలననో, శంకరుని అమృతహస్తమో, యోగ మహిమయో గాని ఆ రోగి పుండ్లు ఊడి మచ్చలు మటుమాయమై శరీరం కరివేరు పువ్వు రంగుతో వెలుగుతూ ఆతడు అనారోగ్యం వీడి తేజోవంతుడయ్యాడు. చూచిన వారందరు విభ్రాంతులయ్యారు. ఉదంకుడు అనే పేరు పెట్టి అతణ్ణి సంఘం లోనికి పంపించారు శంకరులు.

**కుమారిలభట్టు:** గౌతమబుద్ధుడు అవతరించి మత ప్రచార మొనరించిన కొంత కాలానికి ఆయన శిష్యులు భిన్నవిధాలుగా శుష్క తర్కాలతో పలు రకముల పోకడలు పోయారు. కడకు దేవుడు లేడనీ, వేదాలనూ ఉపనిష త్తులనూ నిరసించటం ఆరంభించారు. ఆ విధంగా బౌద్ధమత స్వరూపం మారింది. జైనులు బౌద్ధమతాన్ని ఆదరించడంతో అగ్నిలో ఆజ్యం పోసినట్లైంది. నేర్పూ, చురుకుదనంతో వారి భావాలను బహుళం గా ప్రచారం చేసి ఆ మతవ్యాప్తికి చాలా శ్రమపడ్డారు. బౌద్ధ గురువులు పాండిత్య ము కలవారు కావడంతో వారు భావించినవే సత్యంగా గ్రంథస్థం చేశారు. అదీ ఆ నాటి పరిస్థితి.

సుమారు 2575 సంవత్సరాల క్రిందటి మాట. మహానదీ తీరంలో జయ మంగళము అనే గ్రామం ఉండేది. అందులో చంద్రగుణ యజ్ఞేశ్వరులనే పుణ్యదంపతులకు కుమారిలభట్టు ఉదయించాడు. వేదాలు, శాస్త్రాలు క్షుణ్ణంగా అభ్యసిం చాడు. జైమిని మహర్షి అడుగు జాడలలో మెలగుతూ వేదవిహిత కర్మకాండ లను తానాచరిస్తూ ఇతరుల చేత చేయించుచుండేవాడు. బౌద్ధ జైన మతాలకు రాజాశ్రయం లభించ డంతో ఆ మతస్థులకు పట్టపగ్గాలు లేకుండా పోయాయి. వైదిక మతం ప్రజలలో ఆదరణను కోల్పోతూ ఉంది. ఇది సహించ లేక పోయాడు కుమారిలభట్టు. రాజాశ్రయం పొంది ఉన్న ఆ మతాలను వెడలగొట్టాలి. అందుకు ముందుగా ఆమతంలో ఏముందో కూలంకషంగా తెలిసి కొనాలి. అందుకని కుమారిలభట్టు బౌద్ధభిక్షు వేషం దాల్చి తక్షశిలలోని విశ్వ విద్యాలయంలో విద్యార్థిగా చేరాడు. అందరితోబాటు విద్య నభ్యసిస్తూ ఆ మతం లోని గుట్టుమట్టులు కనిపెట్ట గలిగాడు. వాళ్ళు చేసే వేద నిందలు దుర్భరం గా ఉన్నా కార్యసాధక దీక్షతో వాటిని అన్నిటిని భరించాడు. విద్యాభ్యాసం చివరికి వచ్చేసరికి సహ శిష్యులు ఇష్టాగోష్ఠిలో శ్రుతి స్మృతులను కర్మకాండలను దుయ్యబట్టుతున్నారు. ఘోరాతిఘోరంగా సాగుచున్న వారి మాటలకు సహించి మౌనంగా ఉండలేక పోయాడు. సహేతుకంగా వారి వాదనలు త్రోసిపుచ్చి వారి నోళ్ళు మూత పడేలా తెలియ జేసాడు. సహశిష్యులందరు కలిసి కుమారిలుని ద్రోహిగా నిశ్చయించి గురువులకు నివేదించారు. అది విన్న గురువు అట్టివాడుండ కూడ దనుకొని నిద్రించే సమయంలో అతనిని మేడపై నుండి క్రిందకు పడద్రోయ' మని ఆదేశించాడు. చూచారా! 'అహింస' కు పెద్ద పీటవేసిన మతస్థాపకుని శిష్యపరంపర! గురువు చెప్పినంత పనీ శిష్యులు చేశారు. అలా పడుతున్న కుమారిలభట్టుకు స్పృహ వచ్చి 'వేదములే మహత్తు కలవైనచో నాకెట్టి అపాయము రాకుండు గాక' అని తనకున్న నమ్మకాన్ని ఒడ్డుకొన్నాడు. దూదిలో పడ్డట్టు పడినా చావు తప్పి ఒక కన్ను పోయింది. దానితో అక్కడి నుండి తప్పించు కొనాలని నిశ్చయించాడు. నూలు పోగుతో బిగిం చు కొన్న తన కంకణాన్ని ఈ మారు ఉక్కుతీగతో బిగించాడు. అమరావతీ పట్టణం చేరుకొని భట్టపాదుడు అనే మారుపేరు పెట్టుకొన్నాడు.

## ప్రతి కుటుంబానికి వైద్య సేవలు అందాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ప్రతి కుటుంబానికి వైద్య సేవలు అందాలని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. కుటుంబ వైద్యుడు (ఫ్యామిలీ డాక్టర్) అంశంపై జనహిత కళాశాల ప్రాంగణంలో ఏ.ఎన్.ఎం లకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ బుధ వారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి వైద్యం దరి చేరాలని కుటుంబ వైద్యుడు విధానాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. ఈ విధానంలో భాగస్వాములైన ప్రతి సిబ్బంది అంకిత భావంతో వైద్య సేవలు అందించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలవాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి అంటు వ్యాధులతో పాటు, అంటు వ్యాధులు కానీ కేన్సర్, బి.పి, మధు మేహం వంటి వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. పరిశుభ్రత, పారిశుధ్యం ఆవశ్యకతను తెలియజేయాలని ఆయన అన్నారు. కుటుంబ వైద్యుడు విధానంలో వైద్యునితో కూడిన బృందం గ్రామీణ ప్రాంతాలలో పర్యటించి మంచి సేవలను అందించుటకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ప్రోగ్రాం అధికారి డా. టి. నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామ సచివాలయం పరిధిలో సాధారణ ఆరోగ్య సమస్యలతో పాటు గర్భిణీలు, బాలింతలు, నవ జాత శిశువు లకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. క్షయ, హెచ్.ఐ.వి, కామెర్లు వంటి అంటు వ్యాధులు, బి.పి, మధు మేహం, కేన్సర్ వంటి అసంక్రమిత వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కలిగించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బి. జగన్నాథ రావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి టి.జగన్మోహన్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ అనిల్ తదితరులు పాల్గొన్నారు.


# శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

# కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

# ఎస్ఇజెడ్ గ్యాస్ లీకేజీ పై ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అచ్యుతాపురం ఎస్సీఈజెడ్ బ్యాండెక్స్ లో సీడ్స్ కంపెనీలోని చోటు చేసుకున్న విషవాయు లీకేజీ వలన 150 మంది పైగా తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరిపి దోషులను శిక్షించాలని మాజీ శాసనమండలి సభ్యులు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రెండు నెలల కాలంలోఇది రెండో సంఘటనని యాజమాన్యం నిర్లక్ష్యం ప్రభుత్వం అలసత్వం పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్నాథ్ అసమర్థత పాలన నిర్లక్ష్యం వల్ల ఇటువంటి సంఘటనలు పునరావత్వం అవుతున్నాయని ప్రమాదానికి గురైన వారికి వైద్య సేవలు అందించాలని నాగ జగదీష్ కోరారు. అనకాపల్లి జిల్లా ఉన్న ఎస్సీఈజడ్ లో తరచూ ప్రమాదాలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికార యంత్రాంగం నివారించడంలో విఫలం అవుతున్నారని గతంలో జరిగిన ప్రమాదంపై నివేదికను బహిర్గతం చేసి కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకొని ఉంటే ఈ ఘటన జరిగేది కాదని ప్రమాదం జరిగినప్పుడు మంత్రులు అధికారులు హడావిడి చేసి చేతులు దులుపుకుంటున్నారు తప్ప వాటిని అరికట్టడం లేదని నాగ జగదీశ్ విమర్శించారు.సుమారు 4000 మంది మహిళలు పనిచేస్తున్న ఈ పరిశ్రమల కనీస భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని కార్మికులకు భద్రతా ప్రమాణాలు సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా యాజమాన్యం విఫలమైందని నాగ జగదీశ్ మండిపడ్డారు.

కంపెనీ యాజమాన్యం భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ఇటువంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని నాగ జగదీష్ అన్నారు. కనీసం వేతనాలు అమలు చేయకుండా అతి తక్కువ వేతనాలతో కార్మికుల రక్త మాంసాలు పీల్చివేస్తూ వారి ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని నాగ జగదీష్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారి యంత్రాంగం పరిశ్రమంలో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నాయా లేదా నిరంతరం నిఘా ఉంచాలని ప్రమాణాలు పాటించలేని పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని నాగ జగదీష్ సూచించారు.పరిశ్రమంలో కార్మికులకు భద్రత కల్పించాలని కనీస వేతనాలు అమలు చేయాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. అసమర్థత ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పీడ్ కంపెనీ యాజమాన్యంతో లాలూచీపడి లాకౌట్ ప్రకటించారని ముమ్మాటికి కార్మికులను నట్టేట ముంచడానికి లాకౌట్ ప్రకటించారని మరలా పరిశ్రమ తెరిచే వరకు కార్మికులందరికీ ప్రతినెల జీతాలు చెల్లించాలని అస్వస్థత గురైన వారికి మెరుగైన కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించాలని దానికైన ఖర్చు కంపెనీయే భరించాలని కార్మికులకు వేతనాలు చెల్లించలేని పక్షములో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని నాగ జగదీష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బుధవారం ఉదయం అచ్యుతాపురం ఎస్సీఈజెడ్ వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఊరేగింపు అనంతరం ధర్నా నిర్వహించారు. కంపెనీ లో జరిగిన విషవాయువులు వచ్చిన దానిపై విచారణ జరిపించాలి లాకౌట్ ఎత్తు వేయాలి నినాదాలు చేశారు. పోలీసులతో వాగ్వివాధం తోపులాట అనంతరం 40 మందిని అరెస్టు చేసి అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ కి తరలించారు.


దక్షిణ మధ్య రైల్వే

దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

బహిరంగ ఇ-టెండరు నోటీసు నెం. డిఆర్ఎం/పనులు/బిజెడ్ఎ/16/2022, తేది: 02.08.2022

PUB/0670

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పని కొరకు ఆయా పనులకు ఎదురుగా సూచించిన తేదీలో గం. 15.00 వరకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

వ.నెం. 1. టెండరు నెం. ఇ-04-సెంట్రల్-బిజెడ్ఎ-2022. పని వివరణ: పని పేరు: విజయవాడ డివిజన్- డిఇఎన్/సెంట్రల్/ బిజెడ్ఎ, సీనియర్ డిఇఎన్/సౌత్/బిజెడ్ఎ మరియు సీనియర్ డిఇఎన్/నార్త్/బిజెడ్ఎ పరిధిలో స్మార్ట్ రియల్ టైం గేట్ పొజిషన్ మరియు ఆటో పిఎస్ సిస్టం నాన్ ఇంటర్ లాక్డ్ ఎల్‌సీల వద్ద ఒక సంవత్సరపు కాలం వార్షిక నిర్వహణ. పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు, టెండరు విలువ: రూ. 43,04,122/- ధరావత్తు: రూ. 86,100/- మూసివేయు తేది: 30-08-2022

వ.నెం. 2. టెండరు నెం. ఇ-05-సెంట్రల్-బిజెడ్ఎ-2022. పని వివరణ: పని పేరు: ఎస్‌డబ్ల్యూ-I) గూడూరు జంక్షన్- విజయవాడ సెక్షన్ : డిఇఎన్/సెంట్రల్/బిజెడ్ఎ పరిధిలో ఎడిఇఎన్/బిపిపి సబ్ డివిజన్ యందు సిటిఆర్ (పి)-11.019 కి.మీ. పిక్యూఆర్ఎస్‌తోసూ, సిటిఆర్‌పి- 11.019 కి.మీ. టిఆర్‌టితోసూ మరియు సిటిఆర్ (పి)- 0.463 కి.మీ. మ్యాన్యువల్‌గాను (మొత్తం 22.501 కి.మీ. పొడవున) చేయుట. ఎస్‌డబ్ల్యూ-II) గూడూరు జంక్షన్- విజయవాడ- విశాఖపట్నం సెక్షన్ : టిఎస్ఆర్ (పి)-31.3145 కి.మీ. పిక్యూఆర్ఎస్‌తోసూ, టిఎస్ఆర్ (పి)-31.3145 కి.మీ. మరియు టిఎస్ఆర్‌పి (పి)- 1.726 కి.మీ. మ్యాన్యువల్‌గాను (మొత్తం 64.355 కి.మీ. పొడవున) డిఇఎన్/సెంట్రల్/బిజెడ్ఎ పరిధిలో చేయుట. పూర్తి చేయు కాలం: 18 (పద్దెనిమిది) నెలలు, టెండరు విలువ: రూ. 13,01,42,767/- ధరావత్తు: రూ. 8,00,700/- మూసివేయు తేది: 30-08-2022

వ.నెం. 3. టెండరు నెం. ఇ-06- సెంట్రల్-బిజెడ్ఎ-2022. పని వివరణ: పని పేరు: విజయవాడ- విశాఖపట్నం సెక్షన్ : డిఇఎన్/సెంట్రల్/బిజెడ్ఎ పరిధిలో ఎడిఇఎన్/ఇఇ సబ్ డివిజన్ యందు టిఎస్ఆర్ (పి)-17.17.4155 కి.మీ. పిక్యూఆర్ఎస్‌తోసూ, టిఎస్ఆర్ (పి)-17.4155 కి.మీ. టిఆర్‌టితోసూ మరియు టిఎస్ఆర్ (పి)- 7.514 కి.మీ. మ్యాన్యువల్‌గాను (మొత్తం 42.345 కి.మీ. పొడవున) చేయుట. పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు, టెండరు విలువ: రూ. 8,02,53,183/- ధరావత్తు: రూ. 5,51,300/- మూసివేయు తేది: 30-08-2022

వ.నెం. 4. టెండరు నెం. ఇ-09- సౌత్-బిజెడ్ఎ-2022. పని వివరణ: పని పేరు: ఎస్‌డబ్ల్యూ-I) గూడూరు జంక్షన్- విజయవాడ సెక్షన్ - నెల్లూరు : ఎడిఇఎన్/ఎస్ఎల్ ఆర్ సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఇ/డబ్ల్యూ/ఎస్ఎల్ఆర్ సెక్షన్ యందు వేదాయపాలెం- నెల్లూరు బ్లాక్ సెక్షన్ నడుమ కి.మీ. 171/4-6 నుండి 172/6-8 వరకు డౌన్‌లైన్‌పై బౌండరీ వాల్‌కు మరమ్మత్తులు. ఎస్‌డబ్ల్యూ-II) విజయవాడ- గూడూరు జంక్షన్ సెక్షన్- గూడూరు : ఎస్ఎస్ఇ/డబ్ల్యూ/జిడిఆర్ సెక్షన్ యందు గూడూరు జంక్షన్ స్టేషన్ వద్ద స్టాఫ్ క్వార్టర్లకు నివాస సదుపాయాలు అభివృద్ధి పరుస్తూ మరమ్మత్తులు. ఎస్‌డబ్ల్యూ-III) విజయవాడ- గూడూరు జంక్షన్ సెక్షన్- నెల్లూరు : ఎస్ఎస్ఇ/డబ్ల్యూ/ఎస్ఎల్ఆర్ సెక్షన్ యందు స్టాఫ్ క్వార్టర్ల వద్ద తలుపులు, కిటికీలు, రూఫ్ లీకేజీలు మరియు ఫ్లోరింగ్‌లకు మరమ్మత్తులు. పూర్తి చేయు కాలం: 9 (తొమ్మిది) నెలలు, టెండరు విలువ: రూ. 2,41,91,510/- ధరావత్తు: రూ. 2,71,000/- మూసివేయు తేది: 26-08-2022

వ.నెం. 5. టెండరు నెం. ఇ-10- సౌత్-బిజెడ్ఎ-2022. పని వివరణ: పని పేరు: టిఎఫ్‌టిఆర్ : గూడూరు జంక్షన్- విజయవాడ (డౌన్) వద్ద వివిధ ప్రదేశములలో మొత్తం 18.044 కి.మీ. పొడవున వీక్ ఫార్మేషన్‌కు (టిఎఫ్‌టిఆర్) విత్ బ్లాంకెటింగ్ మెటీరియల్ ఇన్ కంటిన్యువస్ స్ట్రెచ్ బై డైవర్షన్ ఆఫ్ ట్రాఫిక్ ఇన్ ట్రిప్లింగ్/డబ్లింగ్ సెక్షన్. (కంప్లీట్/ఇన్ ప్రోగ్రెస్)తో టిఎఫ్‌టిఆర్ నిర్వహించుట. పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు, టెండరు విలువ: రూ. 21,93,09,152/- ధరావత్తు: రూ. 12,46,600/- మూసివేయు తేది: 29-08-2022

వ.నెం. 6. టెండరు నెం. ఇ-12-నార్త్-బిజెడ్ఎ-2022. పని వివరణ: పని పేరు: ఎస్‌డబ్ల్యూ-I : కాకినాడ పోర్ట్ (సీఓపి): సీనియర్ డిఇఎన్/నార్త్/బిజెడ్ఎ పరిధిలో రెండు స్టేబ్లింగ్ లైన్లు, 5వ లైన్ విస్తరణ మరియు పూర్తి ఇంటర్ లాకింగ్‌తో యార్డు రీమోడలింగ్ చేయుట. ఎస్‌డబ్ల్యూ-II : విజయవాడ డివిజన్- విజయవాడ- విశాఖపట్నం సెక్షన్: రాజమండ్రి వద్ద గల మెము కార్‌షెడ్ వద్ద ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ ఫెసిలిటీస్ ఆగ్మెంటేషన్ చేయుట. పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు, టెండరు విలువ: రూ. 1,04,39,089/- ధరావత్తు: రూ. 2,02,200/- మూసివేయు తేది: 24-08-2022

వ.నెం. 7. టెండరు నెం. ఇ-13-ఈస్ట్-బిజెడ్ఎ- 2022. పని వివరణ: పని పేరు: విజయవాడ డివిజన్ : కొండపల్లి- విజయవాడ సెక్షన్: టిఎఫ్‌టిఆర్ : కొండపల్లి- విజయవాడ సెక్షన్ యందు స్టేషన్ల నడుమ వీక్ ఫార్మేషన్‌కు కి.మీ. 579.00-581.60=2.60 కి.మీ. అప్‌లైన్ పైన 578.50-581.00=2.50 కి.మీ. మరియు 582.50-583.00=0.50 కి.మీ. డౌన్‌లైన్ పైన మొత్తం 5.60 కి.మీ. పొడవున బ్లాంకెటింగ్ మెటీరియల్‌తో టిఎఫ్‌టిఆర్ చేయుట. పూర్తి చేయు కాలం: 14 (పద్నాలుగు) నెలలు, టెండరు విలువ : రూ. 8,39,63,951/- ధరావత్తు: రూ. 5,69,800/- మూసివేయు తేది: 26-08-2022

వ.నెం. 8. టెండరు నెం. ఇ-14-ఈస్ట్-బిజెడ్ఎ-2022. పని వివరణ: పని పేరు: ఎస్‌డబ్ల్యూ-I : ఎస్‌టిపిఎం ఎస్‌టిపిఎం రైల్వే కోలనీ వద్ద ఎస్‌టిపిఎం పార్షియల్ ఈస్ట్ పాక్షిక తూర్పు మరియు పడమర కోలనీల యందు రూఫ్ లీకేజీలకు మరమ్మత్తులు, టాయిలెట్లకు మరమ్మత్తులు, కాంపౌండ్ వాల్స్, లైటనింగ్ మరియు సంబంధిత పనులు. ఎస్‌డబ్ల్యూ-II : ఎస్‌టిపిఎం వద్ద ఎస్‌టిపిఎం పాక్షిక తూర్పు మరియు ఉత్తర కోలనీలు వద్ద రూఫ్ లీకేజీలకు మరమ్మత్తులు, టాయిలెట్‌లకు మరమ్మత్తులు, కాంపౌండ్ గోడలు, లైటనింగ్ మరియు సంబంధిత పనులు. పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు, టెండరు విలువ : రూ. 2,51,80,626/- ధరావత్తు: రూ. 2,75,900/- మూసివేయు తేది: 26-08-2022

వ.నెం. 9. టెండరు నెం. ఇ-15-ఈస్ట్- బిజెడ్ఎ-2022. పని వివరణ: పని పేరు: ఎస్‌డబ్ల్యూ-I : విజయవాడ - డివిజనల్ ఆఫీస్ వద్ద సౌత్ బ్లాక్ సెకండ్ ఫ్లోర్‌లో గల సీనియర్ డిఎఫ్ఎం/ బిజెడ్ఎ ఆఫీసుకు మరమ్మత్తులు. ఎస్‌డబ్ల్యూ-II : విజయవాడ- డివిజన్ ఆఫీస్ వద్ద సౌత్ బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్‌లో గల వర్క్స్ బ్రాంచికి మరమ్మత్తులు. పూర్తి చేయు కాలం: 9 (తొమ్మిది) నెలలు, టెండరు విలువ : రూ. 96,94,728/- ధరావత్తు: రూ. 1,93,900/- మూసివేయు తేది: 26-08-2022

1) ఔత్సాహిక టెండరుదారులు పై టెండరు మూసివేయు తేదీకి ముందు రోజు వరకు ఏవైనా సవరణలు/ మార్పులు చేయబడినవేమో తెలుసుకొనుట కొరకు మా వెబ్‌సైట్ ww.ireps.gov.in సందర్శించవలసిందిగా సూచించడమైనది

డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు), విజయవాడ.

A0906

టెండరు షరతులు/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ "http//www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.


# వరుసగా ఐదవ విడత జగనన్న తోడు



పాడేరు, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలోని ప్రతి మహిళ ఆర్థిక స్వావలంబన, సాధికారత సాధించడమే జగనన్న తోడు కార్యక్రమం ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. జగనన్న తోడు 5వ విడత రుణాల పంపిణీ, లబ్ధిదారులకు వడ్డీ జమ బటన్ నొక్కి ప్రారంభించే కార్యక్రమం బుధవారం తాడేపల్లి ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జగనన్నతోడు పథకం 5 వ విడత క్రింద ఈ రోజు అందిస్తున్న రూ.395కోట్ల రుణంతో కలిపి 15,03,558 మంది లబ్దిదారులకు ఇప్పటి వరకు అందించిన వడ్డీలేని రుణాలు రూ.2,011 కొట్లు అందించటం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి బటన్ నొక్కి ఋణం, వడ్డీ లను నేరుగా లబ్దిదారుల ఖాతాలకు జమ చేసారు.

జిల్లాలో ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ లాంఛనంగా ప్రారంభించి లబ్దిదారులకు నమూనా చెక్కులను అరకు శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాల కృష్ణలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న తోడు పథకం 5వ విడత క్రింద 3,688 మంది లబ్దిదారులకు (అరకు నియోజకవర్గంలో 1621మంది, పాడేరు నియోజకవర్గంలో 1415మంది, రంప చోడవరం నియోజకవర్గంలో 652 మంది) పదేసి వేల రూపాయలు చొప్పున రూ.368.80 లక్షల రుణాలు పంపిణీ నేరుగా లబ్దిదారుల ఖాతాలకు జమ చేయటం జరిగిందన్నారు. అదేవిధంగా 8,075 మంది లబ్దిదారులు బ్యాంకర్లకు చెల్లించ వలసిన వడ్డీ చెల్లించినందున లబ్దిదారులు చెల్లించిన వడ్డీ రూ.20,35,191లు ఆయా లబ్దిదారుల ఖాతాలకు నేరుగా జమ చేయటం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఎటువంటి పూచీకత్తులు లేకుండా నిరుపేద చిరు వ్యాపారులకు, సాంప్రదాయ వృత్తి వ్యాపారులకు ఆర్థిక సాయంగా రూ.10వేలను 12 నెలసరి వాయిదాలలో తిరిగి చెల్లించే విధంగా బ్యాంకుల ద్వారా ప్రభుత్వం రుణాన్ని మంజూరు చేసిన విషయాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. క్రమం తప్పకుండా రుణం మరియు వడ్డీని తిరిగి చెల్లించిన లబ్దిదారులందరికీ ప్రభుత్వమే పూర్తి వడ్డీని రీయింబర్స్ చేస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో అర్హత గల చిరు వ్యాపారులకు చేదోడుగా నిలుస్తున్న జగనన్న చేదోడు పథకం క్రింద లబ్ధిదారులను గుర్తించి అత్యధికమంది లబ్దిదరులుకు రుణాలు అందచేయాలని డిఆర్డిఎ అధికారులను ఆదేశించారు.

అరకు శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ సాంప్రదాయ వృత్తి కళాకారులు, ఫుట్ పాతులపైన, ప్రజా, ప్రయివేట్ స్థలాల్లో తోపుడుబండ్లపై వ్యాపారాలు చేసుకుంటున్న వారు, తల మీద గంపలో వస్తువులు మోస్తూ అమ్ముకునే వారు, సైకిలు, మోటార్ సైకిల్, ఆటోలపై వెళ్లి వ్యాపారం చేసుకునే వారికి ఈ ఆర్థిక సాయం ఎంతో ఉపయోగపడు తుందని, అంత మంచి పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రికి ఎప్పటికీ రుణపడి ఉండాలని సూచించారు. అలాగే తీసుకున్న రుణాలను సక్రమంగా కట్టిన వారికి వడ్డీని ప్రభుత్వం ద్వారా జమచేయడం జరుగుతుందని తెలిపారు.

తమ రోజు వారీ వ్యాపారాల మూలధనం కోసం ప్రయివేటు వ్యక్తులు, వడ్డీ వ్యాపారుల నుండి అప్పు తీసుకొని దానిపై రూ.3ల నుండి రూ.10లు వరకు అధిక వడ్డీ చెల్లించే వారికి స్వస్తి పలికి వారికి వారే జగనన్న తోడు పథక ద్వారా స్వయం ఉపాధి పొందాలని, ముఖ్యమంత్రి తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని సాకారం చేయాలని ఎంఎల్ఎ ఆకాక్షించారు.

ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాల కృష్ణ మాట్లాడుతూ అర్హులందరూ జగనన్న తోడు పథకం క్రింద లబ్ది పొందటానికి గ్రామ వాలంటీర్లు కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి పెద్ద ఎత్తున లబ్దిదారులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ రక్షిత మంచినీరు జల జీవన్ మిషన్ లక్ష్యం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రతి కుటుంబానికి, సురక్షిత మంచినీటి కొళాయిని అందుబాటులోకి తీసుకు వచ్చి ఆరోగ్యకరమైన తాగునీటిని అందించడమే జల జీవన్ మిషన్ లక్ష్యమని విశాఖ జిల్లా ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ వి. రవి కుమార్ తెలిపారు. విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు సంబంధించిన అనకాపల్లిలో ప్రైవేట్ హోటల్లో జరిగిన వర్క్ షాప్ కు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురక్షిత మంచినీరు కొళాయిలను మొదటిగా అన్నీ గ్రామాలలో గల సామాజిక భవనాలు భవనాలకు, అంగన్ వాడీ భవనాలకు, ఆరోగ్య కేంద్రాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మంచినీరు కొళాయిలను సవ్యముగా పని చేసేటట్టు చూడటం, స్థానిక ప్రజల యొక్క యజమాన్య భాగస్వామ్యం తో అందరికీ అవసరమైన సిద్ధమైన జలాన్ని అందించారన్నారు. నీటి యొక్క ఆవశ్యకత, పొదుపుగా వాడటం పై అందరికీ అవగాహన కలిగించాలన్నారు. 73వ రాజ్యాంగ పరణ ప్రకారం ప్రతి గ్రామములో, గ్రామ పంచాయతీ పారిశుధ్య కమిటి పని చేస్తాయన్నారు. ఈ సబ్ - కమిటీల లోని సభ్యులు అన్ని గృహాలకు సురక్షిత మంచినీరు కుళాయిలను అందుబాటులోనికి తీసుకు రావటం తో పాటు, భవిష్యత్ లో ప్రస్తుత నివాసాలకు దూరంగా నిర్మితం అవ్వబోయే గృహాలను ప్రణాళిక లో భాగంగా చేసుకొని, సురక్షిత మంచినీరు కుళాయి లను ఏర్పాటు చేయాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు బి. ఉమా శంకర్ , కె. జవహర్ కుమార్, జగజీవన్ మిషన్ విధి విధానాలను వివరించారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ జరిగింది. జల జీవన్ మిషన్ అమలులో భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వంతో కలిసి తాము చేపడుతున్న పనులు చేయవలసిన పనుల గురించి వివరించారు. ఈ సమావేశంలో విశాఖపట్నం అనకాపల్లి వైయస్సార్ జిల్లాల గ్రామీణ నీటి సరఫరా అధికారులు, జల జీవన్ మిషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహా ధర్నాకు మాకు సంబంధం లేదు



పాడేరు, (విశాఖ సమాచారమ్): స్మార్ట్ విలేజ్ వెల్ఫేర్ సొసైటీ అల్లూరి సీతారామరాజు జిల్లా 11 మండలాలకు చెందిన 172 మందికి సంబంధించి గతంలో 11 నెలల బకాయి జీతాలు మరియు ఇతరత్రా విషయమై తేదీ 11 /7 /22.న మరియు తేదీ 15 /7/ 22.న కొంతమంది పెద్దల సమక్షంలో స్మార్ట్ విలేజ్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ రీజినల్ మేనేజర్ ఇండిపూడి సుధాకర్ గారిని పిలిపించి బకాయి జీతాలు మరియు ఇతరత్రా విషయమై చర్చించి ఒక అగ్రిమెంట్ కుదుర్చుకోవడం అయినది. దానిని అనుసరించి తేదీ 2/ 8/ 2022 .నుండి అల్లూరి జిల్లాకు చెందిన సంస్థ ఉద్యోగస్తులకు కొంతమందికి, జీతాలు వేశారు. మిగిలి వారికి ఈనెల 3,4తేదీలలో బకాయి వేతనాలు ఇవ్వడానికి ఆర్ ఎం గారు అంగీకరించి ఉన్నారు. ఈ సమయంలో కొంతమంది వేరే జిల్లాలకు చెందిన ఉద్యోగస్తులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మహాధర్నాక పిలుపునివ్వడం జరిగింది. ఈ ధర్నాకు మా జిల్లాలో ఉన్న ఉద్యోగులకు ఎటువంటి సంబంధం లేదని తెలియజేస్తున్నాము . ఎందుకంటే అగ్రిమెంట్ ప్రకారం జరుగుతున్న సమయంలో ఈ విధంగా ఉద్యోగస్తులను రోడ్డుపాలు చేయడం మంచిది కాదని, ఏఐటియుసి అమర్ గారికి తెలియజేస్తున్నాము. అల్లూరి సీతారామరాజు జిల్లాకు బకాయి పడ్డ వేతనాలు మరియు ఇతరత్రా మొత్తం చెల్లించిన తదుపరి మిగిలిన జిల్లాల సంస్థ ఉద్యోగస్తులు అందరికీ బకాయి పడ్డ వేతనాలు ఇతరత్రా చెల్లించడానికి సంస్థ %=వీ% గారు అంగీకరించి ఉన్నారు .కావున దయచేసి మిగిలిన జిల్లాల ఉద్యోగస్తులు ఈ విషయమై ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేస్తున్నాము. అదేవిధంగా ఆర్ఎం గారికి ఈ సందర్భంగా విన్నవించునదేమనగా...ఉద్యోగస్తులు అందరికీ బకాయి పడిన వేతనాలు మరియు ఇతరత్రా క్లియర్ చేసి మరిన్ని ప్రాజెక్టులు తీసుకువచ్చి సంస్థను సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగస్తులందరినీ కొనసాగించి ఆదుకోగలరని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో శోభ నాగేష్, వి సూర్యం , మహేష్, టి మేరీ , వి ఊర్వశి మరియు 11 మండలాల్లో ఎగ్జిక్యూటివ్స్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# ప్రజల మనిషి కాకాని వెంకటరత్నం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కాకాని వెంకటరత్నం ప్రజల పక్షాన ఉండే ప్రజల మనిషి అని పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కొనియాడారు. అజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా జరుగుతున్న ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం మూడవ రోజున కాకాని వెంకటరత్నం జయంతి కార్య క్రమం బుధ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మంత్రి, జిల్లా కలెక్టరు జ్యోతి ప్రజ్వలన చేసి వెంకట రత్నం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అజాదీ కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో దేశం కోసం పోరాటం చేసిన గర్వించ దగిన నాయకులను స్మరించు కోవడం ముదావాహ మన్నారు. కాకాని 21వ ఏటనే స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొన్నా రని తెలిపారు. దేశాన్ని బ్రిటిష్ పాలకుల నుండి విడిపించి స్వాతం త్రం తీసుకువచ్చేందుకు వారు అవిరళ కృషి చేశారన్నారు. వారి లో మన రాష్ట్రం, జిల్లాలో అనేక మంది మహోన్నత దేశ భక్తు లు ఉండటం మనకి గర్వకారణమని కాకాని వెంకటరత్నం ఒక సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించినప్పటికి గొప్ప దేశ భక్తి కలిగిన వ్యక్తియని కొనియాడారు. వెంకటరత్నం మహాత్మ గాంధీ ఉపదేశాలతో స్ఫూర్తి పొంది 1924లో రాజకీయ ప్రవేశం చేశారన్నారు. 1955 లో ఆంధ్ర రాష్ట్ర శాసన సభకు జరిగిన తొలి ఎన్నికల్లో ఉయ్యూరు నుండి శాసన సభకు ఏన్నికకావడమే కాకుండా అనంతరం వ్యవసాయ, పశు పోషక, పాలసేకరణ శాఖకు మంత్రిగా పనిచేశారని చెప్పారు. 1972లో జరిగిన జై ఆంధ్ర ఉద్యమంలో వీరు కీలకంగా వ్యవహరించి మంత్రిపదవికి సైతం రాజీనామా చేశారని చెప్పారు. నిరంతరం ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి అని యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ మహోన్నత దేశ భక్తి కలిగిన నాయకులను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ అంకిత భావంతో దేశం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. నీ ప్రపంచంలోనే ఒక ఉన్నతమైన దేశంగా తీర్చి దిద్దాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ జె. సుభద్ర, వైస్ చైర్మన్ సత్యవతి, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఎలమంచిలి శాసనసభ్యులు యు వి సూర్య నారాయణ రాజు డి ఆర్ ఓ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# చిరువ్యాపారుల అభివృద్ధికి జగనన్న తోడు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జగనన్న తోడు చిరువ్యాపారులు, సాంప్రదాయ వృత్తులవారి ఉపాధికి ఊతంగా నిలుస్తోందని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ పేర్కొన్నారు. బుధవారం జగనన్న తోడు పథకం 5వ విడతలో భాగంగా చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాలు, జగనన్న తోడు పథకం కింద రుణాలు పొంది సకాలంలో చెల్లించిన వారికి వడ్డీ రాయితీని, తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాలకు జమ చేశారు. అనకాపల్లి జిల్లాకు సంబంధించి జగనన్న తోడు లబ్దిదారులకు మంత్రి రెండు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిరువ్యాపారులు సాంప్రదాయ వృత్తులవారికి జగనన్నతోడు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిరు వ్యాపారం చేసుకొనే వారికి ఈ పథకం కింద అండగా నిలుస్తోందని తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించినట్లయితే తిరిగి వడ్డీలేని రుణాలు పొందవచ్చున్నారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ జగనన్న తోడు పథకం 5వ విడత కింద జిల్లాలో 17,478 మంది లబ్దిదారులకు ఒకొక్కరికి రూ. 10 వేలు చొప్పున రూ. 17.47 కోట్లు లబ్దిదారులకు జమచేయడం జరిగిందన్నారు. అదే విధంగా జగనన్న తోడు పథకం కింద రుణాలు పొంది సకాలంలో చెల్లించిన 42,878 మంది లబ్దిదారులకు రూ. 77.58 లక్షలు వడ్డీ రీయింబర్స్ మెంట్ కింద లబ్దిదారులకు జమచేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ విడతలో అత్యధికంగా గ్రామీణ ప్రాంతాల్లో చిరువ్యాపారాలు చేసుకునే 13,842 మందికి ప్రభుత్వం వడ్డీలేని రుణాలు మంజూరు అయ్యాయన్నారు. ఈ పథకం ద్వారా ఎటువంటి పూచీకత్తులేకుండా ఒకో లబ్దిదారునికి రూ. 10వేలు చొప్పున రుణాలు అందిస్తున్నదన్నారు.

ఈ సందర్భంగా పొదుపు సంఘాల మహిళలు తయారుచేసిన తినుబండారాలు తదితర వాటిని మంత్రి కలెక్టర్ పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి నుండి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జె. సుభద్ర ఎలమంచిలి జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఎమ్మెల్యే యు వి సూర్య నారాయణ రాజు కే కోటపాడు జడ్పిటిసి ఈర్లె అనురాధ , డి ఆర్ డి ఏ పి డైసీ, మెప్మ పిడి , లబ్దిదారులు పాల్గొన్నారు.

# "జగనన్న తోడు" ఐదవ విడత రుణ సాయం విడుదల



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగనన్న తోడు పథకం ద్వారా 2022 సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులకు వరుసగా ఐదవ విడత రుణ సాయం చేసే కార్యక్రమాన్ని బుధవారం ఉదయం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3,95,000 మందికి గాను 395 కోట్ల రుణ సాయం నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో మీట నొక్కి జమ చేశారు. విశాఖపట్నం జిల్లాకు సంబంధించి 31,185 మంది లబ్ధిదారులకు జగనన్న తోడు పథకంకింద రూ. 31.18 కోట్ల రుణ సాయం లబ్ధి చేకూరింది. అదేవిధంగా జిల్లాలో రుణ సాయం సక్రమంగా చెల్లించిన లబ్ధిదారులకు వడ్డీ మాఫీ క్రింద మొత్తం 34,749 మందికి గాను రూ.61.67 లక్షలు జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తోపుడు బండ్లపై, బుట్టల్లో సరుకులు అమ్మేవారు, ఫుట్ పాత్ లపై వ్యాపారాలు చేసేవారు , సైకిల్ , వాహనాలపై వస్తువులు అమ్మేవారు , కొండపల్లి, ఏటికొప్పాక కొయ్యబొమ్మల లాంటి సాంప్రదాయ హస్తకళలపై ఆధారపడే వారికి రూ.10వేల వరకు వడ్డీ లేని రుణం ఇస్తున్నామని పేర్కొన్నారు.

కాగా జగనన్న తోడు లబ్ది విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి ప్రారంభించగా, జిల్లా స్థాయిలో కలెక్టరేట్ వి.సి హాలులో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం విశాఖపట్నం జిల్లాలో లబ్ధిదారులకు మంజూరైన రూ.31,18,50,000 మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున , ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే ఎం.శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రవీంద్రబాబు, విఎమ్ఆర్డిఎ ఛైర్పర్సన్ ఏ. విజయ నిర్మల తో కలిసి లబ్ధిదారులకు అందజేసారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఎమ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ చిరువ్యాపారులు మరియు సాంప్రదాయ వృత్తిదారుల జీవితాల్లో మరిన్ని కాంతులు తీసుకురావాలని, వారి వ్యాపార, జీవనోపాధి కార్యక్రమాలకు ఈ డబ్బును వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఈ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు.

ఎమ్మెల్సీ రవీంద్రబాబు మాట్లాడుతూ ముఖ్యంగా రోడ్లపై ఎటువంటి సహాయ సహకారాలు లేని నిరు పేద వ్యాపారులకు ఎటువంటి హామీ లేకుండా రుణం మంజూరు ద్వారా ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు

విఎమ్ఆర్డిఎ ఛైర్పర్సన్ ఏ. విజయ నిర్మల మాట్లాడుతూ మహిళా సాధికారత సాధించాలంటే ప్రతి గృహం లోనూ మహిళలు ఎవరిపై ఆధారపడకుండా స్వావలంబన సాధించేందుకు ఈ జగనన్న తోడు పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల మహిళలు కూరగాయలు, వస్త్ర వ్యాపార సంబధిత స్టాల్ ను ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ ఇంఛార్జి అనిత, యసిడి పిడి , బ్యాంక్ అధికారులు, ఇతర పలువురు మహిళా లబ్దిదారులు పాల్గొన్నారు.

# కళలకు నిలయం విశాఖపట్నం



హీరోయిన్ సునీతకు ఉత్తమ నటీ జ్ఞాపిక అందజేస్తున్న మాజీ డిప్యూటీ మేయర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కళలకు నిలయం విశాఖపట్టణం అని మంచి చిత్రాలకు ఎల్లప్పుడూ ప్రేక్షకుల ఆదరణ ఉంటుందని విశాఖలో ఎందరో కళాకారులు ఉన్నారని డిటెక్టివ్ హరి గోపాల్ మంచి చిత్రంగా నిలిచి ప్రేక్షకాదరణ పొందాలని పొందాలని జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీ సా తెలియజేశారు స్థానిక బాలయ్య శాస్త్రి లేఔట్ లో గల సింధూర ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉత్తరాల ప్రొమోని ఆయన చేతుల మీదుగా విడుదల చేశారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ విశాఖపట్టణం కళలకు నిలయం అని ఎందరో కళాకారులు ఇక్కడ నుంచి రకరకాల ప్రదేశాలకు వెళ్లాలని కొనియాడారు డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ గీతా ప్రసాద్ చిత్రం కూడా పెద్ద హిట్ అవ్వాలని కోరుకున్నారు హరగోపాల్ మాట్లాడుతూ విభిన్న కథాంశంతో చిత్రాలు నిర్మించడం ఆనందదాయకం అన్నారు.. ఎన్నో చిత్రాలలో అద్భుతమైన నటన కనబరిచిన, ఇటీవలే విజయవంతంగా ప్రదర్శింపబడి, షికారు .. ఫేమ్.. సునీత మాట్లాడుతూ,, షూటింగ్ లో బిజీ వలన ఈ కార్యక్రమానికి రాలేను ఏమోననిఅని బెంగ పడ్డానని మొత్తం పైన ఈ కార్యక్రమంలో హాజరుకావడం. నా అదృష్టమని , ఈచిత్రంలో నాకు నటనకు ఆస్కారం ఉన్న పాత్ర లభించింది అని తెలియజేశారు ఇంకా ఈ కార్యక్రమంలో ఏది మా ప్రెసిడెంట్ కృష్ణ కిషోర్ విజయ ప్రెసిడెంట్ వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం ప్రెసిడెంట్ శ్రీనుబాబు కళాభినేత్రి బిరుదాంకితులు కళాభినేత్రి బిరుదాంకితులు శివజ్యోతి వ్యాఖ్యాతగా పి రాజేంద్ర ప్రసాద్,, ఇంకా ఈ కార్యక్రమంలో ఢిల్లీ నటుడు , బాబు దేవ్ , రవి నాయక్ నందిని రవితేజ బాబా గీత శాంతి సీత విశాఖ రత్న దర్శక నిర్మాత కె భాస్కర్ రావు పీఏ భాస్కర్ రావు మరియు రవినాగ్.. తదితరులు పాల్గొన్నారు.

# ఏయూలో రెడ్‌క్రాస్ యూత్ వింగ్ ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇండియన్ రెడ్ క్రాస్ స్టేట్ ప్రసిడెంట్ గౌరవనీయులు గవర్నర్ బిస్వభుషన్ హరిచంధన్ పుట్టినరోజు సందర్భముగా రెడ్ క్రాస్ ఛైర్మన్ Dr. ఆరుమల్ల శ్రీధర్ రెడ్డి గారి ప్రోత్సాహం తో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి వి జి డి ప్రసాద్ రెడ్డి గారి పూర్తి సహకారంతో మరియు రెడ్ క్రాస్ చైర్మన్ Dr శివ నాగేంద్ర రెడ్డి గారి పూర్తి సహాయ సహకారాలతో ఆంధ్రా విశ్వ విద్యాలయం లో మొట్టమొదటి పూర్తి స్థాయి రెడ్ క్రాస్ యూత్ వింగ్ ను ఏర్పాటు చేయడము జరిగింది. ఇండియన్ యూత్ రెడ్ క్రాస్ విభాగానికి సోషల్ వర్క్ విభాగాధిపతి డాక్టర్ హరినాథ్ గారు చీఫ్ నోడల్ అధికారిగా, మరియు సీనియర్ యూత్ ఆఫీసర్ గా ఆంధ్రా యూనివర్సిటీ అంబేడ్కర్ కాలేజ్ ఆఫ్ లా విద్యార్థి శెట్టిబతుల సుభాష్ నియమితులు అయ్యారు. ఈరోజు ఆంధ్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.వి. జీ. డి ప్రసాద్ రెడ్డి చేతుల మీదగా ఇద్దరు ఉత్తర్వులు అందుకున్నారు, త్వరలోనే పూర్తి స్థాయిలో యూత్ రెడ్ క్రాస్ వింగ్ ను శక్తివంతమైన సేవసైనిక విభాగంగా మార్చడంలో పూర్తి కృషి చేస్తాం అని తెలిపారు.ఆంధ్రా విశ్వవిద్యాలయం లో మొట్టమొదటిగా యూత్ రెడ్ క్రాస్ ను విజయవంతంగా ఏర్పాటు చేయడంలో శెట్టిబతుల సుభాష్ కృషి అభినందనీయం.

దీనితో పాటుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఇండిపెండెన్స్ వారోత్సవాల్లో యూత్ రెడ్ క్రాస్ contingentకు సుభాష్ ఆంధ్రా విశ్వవిద్యాలయం నుండి ఎంపిక అయినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సెక్రటరీ పి రవికుమార్, డీసీ దిలీప్,ఆంధ్రా విశ్వవిద్యాలయం విద్యార్థులు ఎల్,కిరణ్మయి, ఎం.మహేష్ కే.పవన్ కుమార్, ఎం ఉమా మనికంటేశ్వర రావ్ , న్ హృద్య లు పాల్గొన్నారు.

# గడప గడపకు లో మంత్రి అమర్నాథ్‌కు ఘన స్వాగతం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం అనకాపల్లి 82 వార్డు లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.82 వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత,పట్టణ పార్టీ అధ్యక్షులు జానకిరామరాజు ఆధ్వర్యంలో చవితినివీధి నర్సింగరావుపేట జీవి కోటేశ్వరరావు వీధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అమర్నాథ్ పాల్గొన్నారు..లబ్ధిదారులకు అందిన పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇంతవరకు ఏ ప్రభుత్వం ఇవ్వనని సంక్షేమ పథకాలను ఇస్తున్న జగన్మోహనరెడ్డి ప్రభుత్వాన్ని దీవించాలని అమర్నాథ్ కోరారు. 82 వ వార్డు పరిధిలో సుమారు 50 లక్షలతో నిర్మించనున్న రహదారులు ,కాలువ నిర్మాణ పనులకు అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. స్థానికులు మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి పథకాలు సంతృప్తిగా వున్నాయని తెలిపారు. వార్డు పర్యటనలో మహిళలు మంత్రి అమర్నాథ్ ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు, ఎంపీపీ గొర్లి సూరిబాబు, కసింకోట జడ్పిటిసి దంతలూరి శ్రీధర్ రాజు, కొణతాల మురళీకృష్ణ, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలక రవి, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, 83వ వార్డు ఇంచార్జ్ జాజుల రమేష్,జోనల్ కమిషనర్ కనకమాలక్ష్మి ఎంఈఓ దివాకర్, పలకా రాము, కలగా గున్నయ్య నాయుడు, పొలమరశెట్టి మురళి, పెతకంశెట్టి జగన్మోహన్రావు, సకల గోవిందు, మున్నూరు శ్రీను, గైపురి రాజు, ఆళ్ల నాగేశ్వరరావు, కే.యం. నాయుడు, కోరుకొండ రాఘవ, చింతా రాంజీ, చవితిన కాంతం, ఆడారి గోపి శ్రీను, ఉగ్గిన శ్రీను, ఉగ్గిన అప్పారావు, ఉగ్గిన త్రినాథ్, దొంక సత్య, కోన ఉమ, గణేష్, అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాకాని వెంకటరత్నం జయంతోత్సవాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జై ఆంధ్ర నేత కాకాని వెంకటరత్నం జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో ఆనంద దాయకమని జిల్లా పరిషత్ సి.ఇ.ఓ., ఎస్.విజయ కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో స్వతంత్ర సమర యోధుడు జై ఆంధ్ర ఉద్యమ నేత కాకాని వెంకటరత్నం జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

ముందుగా జిల్లా పరిషత్ సి.ఇ.ఓ., ఎన్.విజయ కుమార్, సమాచార శాఖ ఉపసంచాలకులు వి.మణిరామ్, డి.ఎస్.ఓ., ఎన్.సూర్యారావులతో కలిసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సి.ఇ.ఓ., ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ కాకాని వెంకటరత్నం 1900 సంవత్సరంలో కృష్ణా జిల్లా వుయ్యూరు మండలం ఆకునూరు గ్రామంలో జన్మించారని, వెంకటరత్నం , గాంధీజీ తో కలిసి ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలిపారు. కాకాని వెంకటరత్నం ఆంధ్ర రాష్ట్రం ఏర్పడడానికి ఎంతో కృషి చేశారని, గొప్ప స్వాతంత్ర సమరయోధుడని కొనియాడారు.

సమాచార శాఖ ఉపసంచాలకులు వి.మణిరామ్ మాట్లాడుతూ కాకాని వెంకటరత్నం 1972లో జరిగిన జైఆంధ్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఎందరో స్వాతంత్ర సమరయోధుల కృషి, త్యాగం వల్ల మనకి స్వాతంత్రం సిద్దించిందని వారి స్ఫూర్తితో మనం ముందుకు నడవాలని, వారి స్ఫూర్తితో యువత ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు.

అనంతరం వివిధ కళాశాలల నుండి హాజరైన విద్యార్థిని విద్యార్థులు స్వాతంత్ర సమరయోధులు గురించి ప్రసంగించారు, అనంతరం వివిద కళాశాల విద్యార్థులకు వకృత్వపోటీలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల సీనియర్ ఫ్యాకల్టీ జి నాగేశ్వరరావు, గాజువాక జిల్లా పరిషత్ హై స్కూల్ పి.ఎస్. అసిస్టెంట్ పి రాజారావు, స్కూల్ గేమ్స్ పెడరేషన్ సెక్రటరీ సి.హెచ్ వెంకట్ రెడ్డి, డైట్ కళాశాల సీనియర్ అధ్యాపకులు జి.జి.ఎస్.నాగేశ్వరరావు, నారాయణ, శ్రీ చైతన్య, ప్రియాంక హై స్కూల్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# బ్రాండిక్స్ బాధితులకు జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అచ్యుతాపురం బ్రాండిక్స్ అపెరల్ సిటీ పరిధిలో సీడ్స్ కంపెనీలో విషపు వాయవు వల్ల అస్వస్థతకు గురై అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను జిల్లా పరిషత్ చైర్పర్స జల్లిపల్లి సుభద్ర బుధవారం పరామర్శించారు. చికిత్స పొందుతున్న ప్రతి ఒక్కరి దగ్గరకూ వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అంతా ధైర్యంగా ఉండాలని, భయపడాల్సిన పని లేదని ఆమె వారికి భరోసా ఇచ్చారు. ఒక్కరిద్దరికి తప్ప మిగిలిన వారందరూ ఆరోగ్యంగా ఉన్నారని ఈ సందర్భంగా సుభద్ర తెలిపారు. ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయిలో కోలుకున్నాకే ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయి వెళ్లాలని బాధితులకు చెప్పినట్టు ఆమె పేర్కొన్నారు. తాను బాధితులందరితోనూ వ్యక్తిగతంగా మాట్లాడానని ప్రస్తుతానికి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని చెప్పినట్టుగా జల్లిపల్లి సుభద్ర స్పష్టం చేశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించినట్టుగా ఆమె పేర్కొన్నారు. డీఎంఅండ్ హెచ్‌వోతో ప్రత్యేకంగా చర్చించానని ఎవరికీ ఏ సమస్యా లేదని నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయాలని చెప్పినట్టుగా అప్పటి వరకూ వైద్య సేవలు ఎక్కడా రాజీపడడానికి వీల్లేదని జెడ్పీ చైర్పర్సన్ పేర్కొన్నారు. బాధితులను పరామర్శించిన వారిలో జెడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్రతో పాటు జెడ్పీ వైస్ చైర్పర్సన్ బీశెట్టి వరహాసత్యవతి కూడా ఉన్నారు.


తిరుపతిలో మీకోసం ఒక అందమైన ఉద్యానవనంలో

ప్రశాంతమైన నివాసం.





తిరుపతి బస్ కాంప్లెక్స్ నుంచి కేవలం 8 కిలోమీటర్ల దూరంలో 14 ఎకరాల సువిశాల ఉద్యానవన ప్రాంగణంలో అన్ని విధముల వసతి సౌకర్యాలతో కేవలం 40 లక్షల రూపాయలకే (రెండుగదుల రిసార్ట్) ప్రతీ రూమ్‌లోను 1.5 టన్ ఏసీ, డబుల్ కాట్ మంచం మరియు పరుపు, హాలులో సోఫా, సెంటర్ టేబుల్, కిచెన్‌లో గ్యాస్ మరియు వంట పాత్రలు, బాత్‌రూమ్‌లలో గీజర్ వంటి సౌకర్యాలు, క్లబ్ హౌస్, పూర్తి సెక్యూరిటీ, రెస్టారెంట్, స్విమ్మింగ్ పూల్, ఆధునిక జిమ్, మల్టీ పర్పస్ హాల్, సీసీ కెమేరా పర్యవేక్షణ, ఇంటర్ కామ్, ఇండోర్ గేమ్స్, రక్షిత మంచినీరు, నడక దారి, అన్ని రకముల రవాణా సౌకర్యాలు).

పూర్తిగా సౌకర్యవంతంగా తీర్చిదిద్దబడిన డబుల్ బెడ్‌రూమ్ రిసార్ట్‌ను వెంటనే సొంతం చేసుకోండి. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ అనుమతితో శరవేగంతో నిర్మితమవుతున్న ప్రశాంతి నగర్‌లో ఒక అందమైన, ఆధునికమైన నివాసం లేదా రిసార్ట్‌ను కొనడం ద్వారా మీరు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఆధ్యాత్మికమైన, ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన జీవితాన్ని పొందవచ్చు.

రిసార్ట్ అద్దెకు ఇచ్చి లభించు అద్దెలో సగభాగం ఏరోజుకారోజు లభించే సౌకర్యంతో బాటు ఈ విధమైన ఒప్పందంలో రిసార్ట్ కొనుగోలుదారుకు ఏటా 15 రోజుల ఉచిత వసతి సౌకర్యం కూడా లభిస్తుంది. ఏడాది పొడవునా విద్యుత్, పారిశుద్ధ్యం వంటి నిర్వహణ ఖర్చులు రిసార్ట్ యాజమాన్యం భరిస్తుంది.

విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక తిరుపతిలోని
ఈ ప్రాజెక్టుకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోంది.

మరిన్ని వివరాలకు సంప్రదించండి:

9393949345 లేదా 8247526179

ఇప్పటి వరకు 40 యూనిట్లతో ఒక బ్లాక్ నిర్మాణం
పూర్తికాగా రెండవ బ్లాక్ నిర్మాణ దశలో ఉంది.

సింగిల్ బెడ్‌రూమ్ : రూ. 30లక్షలు
డబుల్ బెడ్‌రూమ్ : రూ. 40లక్షలు

మార్కెటింగ్ ఏజెంట్లకు స్వాగతం
9393949345


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.